సమావేశము - VII
వాల్యూము - 2
సెం. 2

వెల : రూ. 15-00
24 మార్చి, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
ఫాల్గుణం - 3)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం ... 20

1. ప్రత్యేక ప్రస్తావనలు.

2. వాయిదా తీర్మానాల తిరస్కరణ.

III. సభా కార్యక్రమం :

1. 2016-17 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి అనుబంధ వ్యయ అంచనాల సమర్పణ. ... 23

IV. లఘు చర్చ : ... 23

1. బలహీన వర్గాల సంక్షేమం గురించి.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డిప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – ఏడవ రోజు)

## శుక్రవారం, మార్చి 24, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: అందరికీ నమస్కారం. ఇప్పుడు ప్రశ్నోత్తరాలు.

శ్రీ ఎన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజక వర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) (మైకు లేకుండా) : అధ్యక్షా, మతపరమైన రిజర్వేషన్లను పెంచాలనే ప్రభుత్వ ఆలోచనను వ్యతిరేకిస్తూ, నిరసన తెలుపుతున్న అనేక వేల మందిని అక్రమంగా అరెస్టులు చేయడం జరుగుతున్నది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: దయచేసి క్వశ్చన్ అవర్‌కి సహకరించండి. ఏదైనా ఇష్యూ ఉంటే తరువాత చర్చిద్దాం. ప్రశ్న నెం. 1891.

**తెలంగాణ గ్రామీణ రహదారుల అభివృద్ధి సంస్థ స్థాపన**

ప్రశ్న నెం 1891 (41)

డా. పల్లా రాజేశ్వర రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయాలు తెలియజేస్తారా ;

(అ) తెలంగాణా గ్రామీణ రోడ్డు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైన ఉన్నదా ?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) ఎప్పటిలోగా దీనిని ఏర్పాటు చేయడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు) :- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. రామచంద్రరావు: (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. విద్యార్థులు చాలా ఆందోళన పడుతున్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ముందు ప్రశ్నోత్తరాలు కానివ్వండి. రాజేశ్వర్ రెడ్డిగారూ, మీరు ప్రశ్న గురించి మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, మనం ఈ మధ్యనే కొత్త జిల్లాలు, కొత్త ఆర్‌డివో ఆఫీసులు ఏర్పాటు చేసుకున్నాము. కొత్తగా మండల సెంటర్లను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్తగా Road Policyని తీసుకువచ్చారు. ఈ రోజు జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్‌కి ఫోర్‌లేన్ రోడ్లు ఉండాలని, మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు, అలాగే మండల కేంద్రాల నుండి అన్ని గ్రామాలకు కూడా ఉన్న రోడ్లను బాగుచేసుకోవాలని చెప్పి, ఒక పాలసీని తీసుకువచ్చి, శరవేగంగా అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో మనం...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి క్వశ్చన్ అవర్ కానివ్వండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి: మనం కొత్తగా రోడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నట్లయితే కేంద్రం నుండి కొంత మనకు ఆర్థిక సహాయం లభించే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. దీనికి అనుబంధంగానే మరొక రెండు విషయాలు ఉన్నాయి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు ఒక విషయం గమనించాలి. మనం బిసిలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, క్వశ్చన్ అవర్ తరువాత ఏదన్నా ఉంటే మాట్లాడుకోవాలి గాని, క్వశ్చన్ అవర్ కొనసాగించకుండా సభ్యులు నిరసన చెబుతూ, మాట్లాడ్డం భావ్యం కాదు. దయచేసి సభ్యులందరూ ఇది పెద్దల సభ అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు: (మైకు లేకుండా) అధ్యక్షా, దాదాపు నాలుగువేల మందిని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య. కనీసం నిరసన తెలిపే అధికారం కూడా ఇవ్వకపోతే ఎలా అధ్యక్షా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రస్తుతం తెలంగాణలో ఉభయ సభల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శాంతి,భద్రతలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, పోలీసులపైన ఉంది. ఈ రోజు తెలంగాణలో ప్రజల ద్వారా ఎన్నుకోబడిన, ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే, రాజ్యాంగానికి లోబడే నిర్ణయాలు తీసుకుంటుంది తప్ప, సభ్యులు శ్రీ రామచంద్రరావుగారు అన్నట్లుగా రాజ్యాంగ విరుద్ధంగా పనిచేసే అవసరంగాని, ఆలోచనగాని మాకు లేదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది పెద్దల సభ. దయచేసి సహకరించి, ప్రశ్నోత్తరాలను కొనసాగించవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజక వర్గం) : థాంక్యూ ఛైర్మన్ సాబ్. గౌరవ సభ్యులు చెప్పినట్లు 12 శాతం ముస్లిం రిజర్వేషన్...

మిస్టర్ ఛైర్మన్: దాని మీద ప్రభుత్వం వివరణ ఇస్తుంది. మీరు, మీరు మాట్లాడుకోవడం కాదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నేను అనేది ఏమంటే రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని సభ్యులు చెబుతున్నారు. కానీ, ఆ విషయాన్ని టిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. దానికి ప్రజల ఆమోదం కూడా లభించింది. కాబట్టి ఇది రాజ్యాంగం ప్రకారం కరెక్టా, కాదా అని కాదు.

(సభ్యులు శ్రీ ఎన్. రామచంద్రరావు నిరసన తెలుపుతూ, సభ నుండి వాకౌట్ చేశారు.)

మిస్టర్ ఛైర్మన్: డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారూ, మీరు ప్రశ్న గురించి మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, రోడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం ఓ.కే. అధ్యక్షా, కానీ ప్రస్తుతం కొత్త మండలాలు ఏర్పాటైనాయి. ఆ మండలాలనుండి జిల్లా కేంద్రాలకు త్వరలోనే డబుల్ రోడ్లు వేస్తామని చెప్పారు. దాని కొరకు ఏమైనా చర్యలు తీసుకున్నారా? అది పంచాయతీ రాజ్ పరిధిలోకే వస్తుందా? లేనట్లయితే దానిని ఆర్ అండ్ బికి మార్చడానికి నిర్ణయం తీసుకున్నారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. రెండవ విషయం ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో వాహనాల సంఖ్య చాలా ఎక్కువగా పెరిగిపోయింది. వాటి వేగం కూడా చాలా ఎక్కువగా ఉండడం వలన, ప్రమాదాలు జరిగితే, fatal accidents అవుతున్నాయి. కాబట్టి ఆ రోడ్లను ఉన్నంతవరకు బాగుచేయడానికి గల అవకాశాలను పరిశీలిస్తూ, అదే విధంగా రోడ్ల పక్కన పెరిగిన చెట్లు కూడా ఈ ప్రమాదాలకు కారణమవుతున్నందున, వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారా తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ రోడ్లకి సంబంధించి గౌరవ సభ్యులు అడిగినట్లు రాష్ట్రంలో మొత్తం 70,000 కిలోమీటర్లు ఉన్నాయి. ఇప్పటివరకు 25,000 కి.మీ వరకు బిటి మరియు సిసి రోడ్లుగా మార్చుకున్నాము. మరొక 5,000 కి.మీ. రోడ్లకి మంజూరు చేసి, పనులు ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇంకా సుమారుగా 40,000 కి.మీ. రోడ్లు వేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామం నుండి మండలానికి డబుల్ రోడ్లు, అలాగే మండలం నుంచి జిల్లాలకు డబుల్ రోడ్లు, జిల్లానుంచి రాష్ట్ర రాజధానికి ఫోర్‌లేన్ రోడ్లు నిర్మించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఇప్పటికే పంచాయత్ రాజ్‌శాఖ ద్వారా గ్రామాలనుండి మండలాలకు, మండలాల నుండి జిల్లాలకు చేసే ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆర్ అండ్ బి ద్వారా మండలం నుండి జిల్లాకు డబుల్ రోడ్లు పెద్ద ఎత్తున మంజూరు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారుగా రూ.7,000 కోట్లకు మంజూరు ఇచ్చి, ఇప్పటికే పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయి. చేయవలసింది కూడా ఇంకా ఉంది కాబట్టి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సభ్యులు సూచన చేయడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. దాని వలన మనకు కూడా కొంత రిలీఫ్ వచ్చే అవకాశం కూడా ఉంటుంది. అలాగే రోడ్లకు సంబంధించి కర్వ్స్ ఉన్నాయి, వాటిని సరిచేయాలని సభ్యులు సూచించడం జరిగింది. కొత్తగా వేస్తున్న రోడ్ల విషయంలో వాటిని సరిచేస్తున్నాము. కొన్ని

కేసుల్లో ల్యాండ్ అక్విజిషన్ సమస్యలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

ఈ రోడ్ల వెంబడి చెట్లు, కంప పెరిగి, అక్కడ మెయింటెనెన్స్ సరిగా లేదని చెప్పడం జరిగింది. దీనిని ఇప్పటికే గ్రామాలలో "నరేగా" కార్యక్రమం క్రింద చేపట్టడం జరిగింది. ప్రతి సంవత్సరం రోడ్ల మెయింటెనెన్స్ కొరకు కొంత బడ్జెటు ఉంటుంది. దానితో పాటు, నరేగా నిధులు కూడా ఉంటాయి. వాటిని వినియోగించి, క్లియర్ చేయించే ప్రయత్నం చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, పంచాయత్ రాజ్ శాఖ మంత్రిగారు గ్రామం నుండి మండలం, మండలం నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి చాలా చోట్ల రోడ్లను వేసామని చెప్పడం జరిగింది. దానికి రూ.7,000 కోట్లు ఖర్చు పెట్టినామని చెప్పినారు. కాని ఎక్కడ చూసినా కూడా పాత రోడ్లనే కొద్దిగా మరమ్మత్తులు చేయడం జరిగింది. వారు చెప్పినట్లు కొత్త రోడ్లుగాని, డబుల్ రోడ్లుగాని, ఫోర్ లేన్ గాని ఎక్కడా కూడా కాలేదు. కాంట్రాక్టర్లు కూడా ఈ మధ్య ధర్నా చేసి, మేము పనులు చేయడం ఆపి వేస్తాము, సంవత్సరం నుండి మాకు ప్రభుత్వం నుండి బిల్లులు రావడం లేదంటున్నారు. మరి పాత పనులకే బిల్లులు చెల్లించలేకపోతే, కొత్త పనులు ఎలా చేస్తారు? దయచేసి ఇప్పుడు కాకపోయినా, తరువాతైనా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని రోడ్లు మెటల్ అయినాయి, ఎన్ని బిటి అయినాయి, ఎన్ని ఫోర్‌లేన్‌గా మారాయి అనే వివరాలు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వాన గతంలో ఎప్పుడూ చేపట్టనటువంటి పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఎల్ఓపిగారు అడిగిన సమాచారం ... 2014-15 సంవత్సరంలో 3,460 కి.మీ. దానికి అయిన ఖర్చు రూ.540 కోట్లు. 2015-16వ సంవత్సరంలో 9,514 కి.మీ. దానికి అయిన ఖర్చు రూ.1563 కోట్లు. ఇందులో నాలుగు బ్రిడ్జెస్ కూడా చేసాము. 2016-17వ సంవత్సరానికి 1863 కి.మీ. అందుకు అయిన ఖర్చు రూ. 2461 కోట్లు. మొత్తం కలిపి 19,561 కి.మీ. ఖర్చు రూ.4571 కోట్లు. గడచిన పది సంవత్సరాలు తీసుకుంటే ఈ మొత్తంలో సగం కాదు, కనీసం పావు వంతు కూడా ఖర్చు చేయలేదు. వారు బిల్లులు చెల్లించడం లేదన్నారు. కాని అది వాస్తవం కాదు. రెగ్యులర్‌గా పేమెంటు చేస్తున్నాము. ఇప్పుడు కొన్ని బకాయిలు మాత్రం ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే క్లియర్ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. శాంక్షన్ చేసిన పనులన్నీ పూర్తి చేస్తామని కూడా తెలియజేస్తున్నాను.

## FILLING UP OF P.E.T. POSTS IN GOVERNMENT SCHOOLS

LCQ No. 2064 (42)

Sri Karne Prabhakar, MLC:-Will the Deputy Chief Minister (Education) be pleased to state:

a) Whether there is any proposal to fill up the vacant posts of Physical Education Teachers in Government Schools ; and

b) If so, the details thereof ?

HON'BLE DEPUTY CHIEF MINISTER (Education) (SRI KADIYAM SRIHARI):- (a) Yes Sir,

(b) Based on enrollment and rationalization of the posts finalized by the School Education Department, the Telangana Public Service Commission is initiating the process to fill up 416 vacant posts of Physical Education Teachers (P.E.Ts) in the Government / Local Body Schools.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో 416 పిఇటిలను నియమించే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. మన రాష్ట్రంలో దాదాపుగా ఒక ఆరు వేల పాఠశాలలు ఉన్నట్లుగా ఒక అంచనా. ఈ రోజు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న మన రాష్ట్రం క్రీడా రంగంలో కూడా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. అందుకొరకు విద్యార్థులకు పిఇటిల ద్వారా వ్యాయామ విద్యను అందించవలసి ఉంది. ఈ మధ్య కాలంలో పిల్లలకు చదువే ప్రధానంగా భావిస్తూ, వారికి ఆటల్లో ప్రావీణ్యం లేకుండా చేస్తున్నారు. వారికి శారీరక పటుత్వం తగ్గిపోతుంది. చిన్న వయసుకే వారికి బి.పి. షుగర్ వంటి జబ్బులు వస్తున్నాయి. కాబట్టి వ్యాయామం కొరకు ఒక క్లాసుని ఖచ్చితంగా ఏర్పాటుచేయవలసి ఉంది. పిఇటిల నియామకం జరిగితే, పిల్లలకు, సొసైటీకి, రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి పిఇటీల ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, ఇటీవల ముఖ్యమంత్రిగారు, అలాగే ఉప ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే జీ.ఓ. 1718 ద్వారా 1,047 పిఇటీలను ఫిజికల్ డైరెక్టర్లుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి ఈ సందర్భంగా నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన దేశం, మన రాష్ట్రం కూడా ఈ వ్యాయామ విద్యలోగాని, క్రీడలలోగాని పూర్తిగా వెనుకబడిపోయాయని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పోటీల సందర్భంగా మన దేశాన్ని క్రింది నుండి చూసుకుంటూ రావలసిన పరిస్థితి ఉంది. అందు కొరకు మనం వ్యాయామ విద్యను ప్రైమరీ స్టేజి నుండి, యోగా విద్యను కూడా ప్రాథమిక తరగతుల నుండి మొదలుపెట్టినట్లయితే సమాజానికి మంచి ఆరోగ్యవంతమైన యువతను అందించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, ఈ రోజు పాఠశాల విద్యలో వ్యాయామ విద్యను ఒక కంపల్సరీ సబ్జెక్టుగా పెట్టినట్లయితే, క్రీడాపరంగా పిల్లలకు మంచి ప్రోత్సాహాన్ని కల్పించిన వాళ్లమవుతామని తెలియజేసుకుంటూ, అందుకొరకు పిఇటి ఉపాధ్యాయుల నియామకం జరిపించి, వారికి ఇన్-సర్వీస్ ట్రైనింగ్ కూడా ఏర్పాటుచేసే ఆలోచన ఏదైనా ఉందా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి హైస్కూళ్లలో పిఇటి పోస్టులు లేవు. కొన్ని పాఠశాలల్లో మాత్రం ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఉన్నాయి. కాబట్టి కాంట్రాక్టు ప్రాతిపదిక మీద పిఇటిలను నియామించే ప్రతిపాదన ఏదైనా ఉందా తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో SSA ద్వారా పిఇటిల నియామకం చేసి, క్రీడలను అభివృద్ధి పరచిన ఉదంతాలు ఉన్నాయి. కాబట్టి అన్ని పాఠశాలలకు ఈ SSAల ద్వారా పిఇటీలను నియమించే ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా కోరుతూ, రెండవది పిఇటీలకు ట్రైనింగ్ ఇచ్చే అత్యున్నత ప్రమాణాలు గల సంస్థ మన దోమల్‌గూడలో ఉంది. ఆ ట్రైనింగ్ కాలేజీలో ఒక్క పోస్టులో కూడా ఈ రోజు పిఇటి ఉపాధ్యాయులు లేరు. కాబట్టి ఆ ఖాళీలను భర్తీ చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా అనే విషయం తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, 416 పిఇటీ పోస్టులు ఖాళీ ఉన్నాయని ఉప ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు చెప్పడం జరిగింది. వాటిని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు. కాని ఇందాక చీఫ్ విప్‌గారు చెప్పినట్లుగా దోమల్‌గూడలో చాలా పెద్ద ట్రైనింగ్ సంస్థ ఉన్నప్పటికీ, పోస్టులు ఖాళీగా ఉన్నాయంటారు. నేను ఈ సందర్భంగా మనవి చేసేది ఏమిటంటే హెల్త్ బాగుండాలంటే, పిఇటీ టీచర్లు ఉండాలి. కాబట్టి ఈ 416 పోస్టులు కూడా అవసరానికి చాలవని నేను అభిప్రాయపడుతున్నాను. ఇన్ని వేల స్కూల్స్ ఉన్నప్పుడు, పిఇటీలు కూడా అందుకు అనుగుణంగా ఉండాలి. మీరు ఇచ్చిన పాఠశాలల సంఖ్య వేలల్లో ఉంది. కాని పోస్టులు మాత్రం 416 అని పేర్కొంటున్నారు. కాబట్టి దానిని సర్దుబాటు చేయవలసిన అవసరం ఉంది. గత మూడు సంవత్సరాల నుండి పిఇటీ పోస్టులు ఎక్కడా భర్తీ కాలేదు. కాబట్టి మొత్తం ఖాళీలకు నోటిఫికేషన్ ఇచ్చి, సాధ్యమైనంత త్వరలో భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే జాతీయ స్థాయిలో లిటరసి పర్సెంటేజి 74 శాతం ఉంటే, మన రాష్ట్రంలో అది 66 శాతంగానే ఉంది. మొత్తం 29 రాష్ట్రాలలో మనం 17వ స్థానంలో ఉన్నాము. అన్ని విధాలుగా తెలంగాణ నెంబర్.1గా ఉండాలనుకున్నప్పుడు విద్యావరంగా కూడా నెం.1 ఉండేటందుకు మీరు తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా మనవి చేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**10.20 ఉ.** శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాష్ట్రంలో 2265 పిఇటి పోస్టులు మాత్రమే పాఠశాలల్లో మంజూరై ఉన్నాయి. శాంక్షన్డ్ పోస్టులలో ఉన్న ఖాళీలు 416. ఆ 416 ఖాళీలు ఏవైతే ఉన్నాయో వాటిని భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయమని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కి లేఖ కూడా రాశాం. సభ్యులు కర్నె ప్రభాకర్ గారు, పూల రవీందర్ గారు, కాటేపల్లి జనార్థన్‌రెడ్డిగారు, చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి గారు, పెద్దలు షబ్బీర్ అలీ గారు కోరినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో వ్యాయామ విద్యకి పెద్ద పీట వేయాలనే ఆలోచన ఉన్నది. మీరందరూ చెప్పినట్లుగా ఇప్పటికిప్పుడు పోస్టులను క్రియేట్ చేసి రిక్రూట్ చేయడం కొంత ఆలస్యం అయ్యే పని కాబట్టి సర్వశిక్షా అభియాన్‌లో వంద మంది కన్నా ఎక్కువ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటు ఉన్న అన్ని హైస్కూల్స్‌లో ముందు కాంట్రాక్ట్ బేసిస్‌లో ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని తీసుకునే అవకాశం ఉంది. 2017-18 విద్యా సంవత్సరంలో శాంక్షన్డ్ పోస్టులను ఫిలప్ చేస్తూనే శాంక్షన్ లేని ఉన్నత పాఠశాలల్లో, ఎక్కడైతే వందకు పైగా విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటు ఉందో అక్కడ సర్వశిక్షా అభియాన్ ద్వారా తప్పకుండా కాంట్రాక్ట్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని తీసుకుంటాం. ఫిజికల్ ఎడ్యుకేషన్‌ని ఒక కంపల్సరీ సబ్జెక్టుగా తీసుకొని ఎంకరేజ్ చేయవలసిన అవసరం చాలా ఉందని ఈసందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

లిటరసీ లెవెల్స్‌పై పెద్దలు షబ్బీర్ అలీ గారు మాట్లాడారు. దీనికి సంబంధించి వారిదే ఒక క్వశ్చన్ ఉంది, ఆ క్వశ్చన్ వచ్చినపుడు అన్ని వివరాలు నేను వారికి చెబుతానని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ నెం. 1845 ను సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

## MOTOR VEHICLE TAX REVENUE TO URBAN LOCAL BODIES

LCQ No. 2126(44)

Sarvasree: Syed Aminul Hasan Jafri, MLC, Syed Altaf Hyder Razvi, MLC:- Will the Minister Information Technology & Municipal Administration & Urban Development be pleased to state:

a) Whether it is a fact that the Second State Finance Corporation has recommended that 10% of Motor Vehicle Tax realised shall be released to Urban Local Bodies ; and

b) If so, the details thereof ?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (1) DEPARTMENT (Sri K. TARAKA RAMA RAO):- (a) Yes Sir,

(b) The Motor Tax compensation of ULBs was withdrawn w.e.f 01.04.2009, in view of payment of salaries and pensions to the Municipal employees through Treasuries under '010 salaries head of account.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency) :

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! جہاں تک GHMC کا سوال ہے، یہ بہت ہی اہم question ہے۔ GHMC میں Motor Vehicle Act کے ذریعہ جو taxes وصول کیے جاتے ہیں، اس میں روڈ ٹیکس بہت اہم ہے، basically GHMC maintains the entire roads in GHMC limits, اس میں کافی بڑے expenses ہوتے ہیں، ساری چیزیں ہوتی ہیں، اور 2009ء میں جیسا کہ منسٹر صاحب نے کہا کہ اس کو withdraw کرلیا گیا ہے۔ تو ایک تو یہ کہ یہ رقم GHMC کو واپس جانی چاہئے which was rightly there earlier, اور RTC کا جو بوجھ GHMC پر ڈالا گیا ہے، وہ پچھلے دو now this is the third financial year, financial years, کافی بڑا amount اس میں جاتا ہے to cover up losses of TSRTC, تو اس میں میں کہنا چاہوں گا کہ اگر یہ نقصانات کو GHMC پر ڈالا جاتا ہے دوسری طرف سے تو جو ٹیکسس GHMC کو آتا ہے، وہ بھی نہیں آرہے ہیں تو میں سمجھتا ہوں کہ اس کو حکومت کو seriously consider کرنا چاہئے so that the services given to GHMC, the people residing in GHMC limits, حیدرآباد کے جو لوگ ہیں، ان کو اس کی وجہ سے suffer ہونا پڑ رہا ہے۔ This can be sorted out. اور اس میں بہت ہی اہم چیز، جو State Finance Commission ہے، وہ اگر آپ constitute کریں گے تو various taxes which should be coming into GHMC which are not coming right now, can be sorted out. میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ جاننا چاہتا ہوں کہ whether these proposals which are put in آپ اس کے بارے میں کیا کریں گے، اور آپ کب تک Finance Commission کو constitute کریں گے، یہ تمام چیزیں اگر ہوتی ہیں تو GHMC and the people living in Hyderabad will get better services. میں یہ تین چیزیں آپ کے ذریعہ منسٹر صاحب سے جاننا چاہتا ہوں۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): میں آپ کے ذریعہ منسٹر صاحب کو یہ بتلانا چاہتا ہوں کہ کئی state taxes ہیں جن کو آپ urban local bodies کے ساتھ share کرتے ہیں، جیسا کہ professional tax ہے، entertainment tax ہے، اور registration and stamps duty ہے، تو یہ دیکھا جا رہا ہے صاحب کہ جو GHMC ہے اور جو دوسرے municipal bodies ہیں، اور جو دوسری municipal corporations and municipalities ہیں، ان کو stamps and registrations کے پیسے تو دیے جا رہے ہیں، 90% جو collection ہوتا ہے، وہ دیے جا رہے ہیں۔ مگر professional tax and entertainment tax ہے، اس میں بھی 90% جو collections رہتے، وہ local bodies سے share کرنا آج ضروری ہے as per the Act. مگر

اب یہ ہو رہا ہے کہ ٹیکس collect ہو رہا ہے مگر اس میں سے صرف 20-30% share جی ایچ ایم سی اور جو دوسرے local bodies and urban local bodies ہیں ان کو دیا جا رہا ہے۔ اور اسی طریقہ سے entertainment tax کا بھی collection جو ہو رہا ہے، اس میں 90% کو نہیں دیا جا رہا ہے۔ اور اس سے ہٹ کر حیدرآباد میں GHMC area میں ریاستی حکومت کے کئی properties ہیں، اور اس پر property tax Rs.101 crores جو GHMC نے ریاستی حکومت کو اپنے proposals submit کئے ہیں، کہ ہم کو Rs.101 کروڑ روپے property tax کے ذریعہ آنا چاہئے۔ یہ property tax کا بھی ریاستی حکومت پورا نہیں دے رہی ہے۔ اس میں بھی ایک 30-40% lumpsum amount دے رہی ہے۔ میری جو گزارش ہے کہ ریاستی حکومت جتنے بھی local bodies کو state taxes سے share ملنا چاہئے، اس میں وہ پورا share دینا چاہئے۔ ایک دوسری چیز یہ ہے کہ TSRTC کے city losses کا ایک cabinet decision ہوا تھا کہ GHMC کو compensation دیں۔ جو بھی losses ہو رہے ہیں TSRTC کو، وہ دیں۔ اس کے تحت آپ کو 2015-16 میں تقریباً تین سو کروڑ روپے GHMC دی۔ اور پھر 2016-17 کے first half میں پھر 150 کروڑ روپے GHMC نے جو دی ہے، ریاستی حکومت کو TSRTC کے losses کی وجہ سے۔ اور اس کے بعد یہ ہوا کہ یہ issue جب General Body میں اٹھایا گیا اور Standing Committee میں اٹھایا گیا تو اس کے بعد حیدرآباد کے Mayor بونتو رام موہن صاحب نے ریاستی حکومت کو ایک لیٹر لکھا ہے کہ GHMC کا financial condition ایسا نہیں ہے کہ وہ RTC کے city losses کو bear کرے۔ تو میں یہ گزارش کرتا ہوں کہ متعلقہ منسٹر صاحب Cabinet میں سی ایم صاحب کے سامنے پیش کریں اور GHMC کے اوپر جو بوجھ پڑا ہے، اس کو withdraw کریں۔ شکریہ۔

SRI K. TARAKA RAMA RAO: The Hon'ble Members have raised two issues. Firstly, I would like to inform through the Chair that the First Finance Commission of the State Government of Telangana has already been constituted on 06-03-2015 with Three Members. But, the Members are yet to be identified and nominated for the said Commission and once they are nominated, it will commence its survey and explore the possibilities of revenue generation. Secondly, the State Finance Commission was constituted in unified Andhra Pradesh in the year 1998 and they had examined the situation and recommended as to what the urban local bodies and the rural local bodies need to do.

تب ہی انہوں نے ایک recommendation دیا تھا کہ جیسا کہ آپ نے یہ مسئلہ اٹھایا، انہوں نے recommendation دیا تھا کہ جو Motor Vehicle Tax سے آتا ہے، اس میں سے کچھ فیصد local bodies کو دیا جائے تا کہ they will also be strengthened. In fact, the indication and the thorough process behind that decision was that this needs to be given to the urban local bodies so that they can pay the salaries of their employees. ان کا ارادہ یہ تھا۔ تو اس لئے اس وقت کی حکومت نے اس کو قبول کیا۔ قبول کرنے کے بعد subsequently, Municipal employees نے ایک agitation شروع کر دیا کہ ہمیں municipality سے تنخواہ مت دو، کیونکہ وہ fickle ہے، اس کے revenues consistent نہیں ہیں، تو اس وجہ سے ہمیں تکلیف ہو رہی ہے، اور Treasury سے ہمیں پیسہ دیجئے جو 010 Head of Account ہوتا ہے، اس سے Treasury سے ہمیں تنخواہ دیجئے۔ تو پھر حکومت نے ان کے مطالبہ کو قبول کیا اور 25.02.2009 کو G.O.Ms.179 جاری کر کے ان تقریباً 8300 ملازمین کو Treasury سے پیسہ دینا شروع کیا۔

اگر اس میں سے آپ 10% بھی urban local bodies کو دیتے ہیں، تو وہ 220 crores ہوں گے۔ لیکن آج جو ملازمین 8,300 سے زیادہ ہیں، ان کی ریاستی حکومت ہی خود 225 crores سے زیادہ پیسے دے رہی ہے۔ تو وہ almost match کرتا ہے۔ تو آپ نے جو مسئلہ اٹھایا، وہ ایک اہم مسئلہ ہے۔ نہ صرف Motor Vehicle Tax بلکہ Library cess, professional tax, باقی جو devolution دیتے ہیں urban local bodies کو، ہم دینے کی کوشش کر رہے ہیں۔ لیکن اس پر State Finance Commisison بیٹھے گا، اس کا constitution تو ہو گیا۔ اب اس پر پوری طرح سے بحث بھی ہوگی۔ ہم بھی ان سے بات کریں گے۔ اور urban local bodies کو strengthen کرنے کے بارے میں آپ کا جو مشورہ ہے، ہم اس کو سنجیدگی سے لیں گے۔ دوسری بات میں آپ کو یاد دلانا چاہتا ہوں کہ RTC بھی ہماری ہی ہے۔ آج RTC جو losses incur کر رہی ہے، وہ بھی آج غریبوں کو service دینے کی وجہ سے ہے۔ RTC is not run on a profit motive. We are running it with the intention of serving the people, with the intention that maximum reach is achieved including the old city and the new city of Hyderabad. Today, around 3800 buses belonging to RTC ply in the city of Hyderaad. So my request to you through the Hon'ble Chairman is that RTC بھی ہماری ہے، GHMC بھی ہماری ہے، آج پہلی بار ریاستی حکومت نے 1,000 کروڑ اس بجٹ میں GHMC کو دیا اور 1,400 کروڑ ہم نے HMWS&SB کو دیا، اور باقی بہت سارے پروگرام ہیں۔ In fact, میں نے بجٹ میں Demands میں بھی وہاں پر اسمبلی میں کہا کہ 5,599 کروڑ ہم نے اس بار Municipal Administration کو بجٹ میں

دیا۔ But out of budget, we are raising another 5,000 crores. تو میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ RTC and GHMC کے جو مسائل ہیں، حکومت پوری طرح سے واقف ہے۔ تو آپ نے جو مسئلہ اٹھایا، میں ضروری اہم صاحب کی توجہ میں لاؤں گا اور ہم ضرور اس کا حل نکالنے کی کوشش کریں گے۔

## పదోన్నతుల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం. 1856(45)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అడవులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల పదోన్నతులలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ అమలుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

గౌ.న అడవులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ (శ్రీ జోగు రామన్న):- అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో వెనుకబడిన తరగతి వాళ్లు సుమారుగా 54శాతం ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆనాడున్న ప్రభుత్వాలను కోరారు. మేము కూడా ఆ సభలో ఉన్నపుడు కోరాం, కానీ ఆ ప్రభుత్వాలు బిసి లకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేసే విషయాన్ని పట్టించుకోలేదు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఒక ఆశ కలుగుతోంది. దయార్ద్ర హృదయుడైన ముఖ్యమంత్రిగారున్నారు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలు బాగుండాలి, అన్ని వర్గాలకు న్యాయం జరగాలనే తపనతో మన ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం కాబట్టి తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏ విధంగానైతే ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారో అదే విధంగా వెనుకబడిన తరగతులకు కూడా కల్పించాలి. చాలా పేద పరిస్థితుల్లో బిసి ఉద్యోగులున్న సందర్భంలో వాళ్లకి ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ పాటించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా బిసిలకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ పాటించాలి.

సభలో ఐటి మంత్రిగారున్నారు కాబట్టి వారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఐటి కంపెనీలలో ఇంత వరకు రిజర్వేషన్ పాటించడం లేదు. ఐటి ఇండస్ట్రీస్‌లో లక్షలాది మందిని రిక్రూట్ చేస్తున్న సందర్భంలో... ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు రిజర్వేషన్ పాటించినట్లయితే వాళ్లకి సహాయం చేసిన వాళ్లం అవుతాము. ఆవిషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. అక్కడ తప్పకుండా రిజర్వేషన్ అమలు చేస్తే మన తెలంగాణ ప్రభుత్వంలో వాళ్లకి కూడా సమన్యాయం జరిగే అవకాశాలున్నాయని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు - ఖమ్మం) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ – అసలు ఈ ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. సమాజంలో 54శాతం ఎవరైతే బడుగు బలహీన వర్గాల వాళ్లున్నారో వారికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఇంకా నష్టం జరుగుతోంది. కాబట్టి వారికి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు పరిశ్రమలలో ఖచ్చితంగా రిజర్వేషన్ కల్పించి, ఆర్థికంగా బాగు చేసినట్లయితే వాళ్లు ముందుకొచ్చే అవకాశం ఉంది. మన ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం .. బంగారు తెలంగాణాని సాధించుకోవాలనే ఆలోచనతో ముందుకు పోతున్నారు. ఆ బంగారు తెలంగాణాని సాధించాలంటే ఈ అట్టడుగు వర్గాలను ఆర్థికంగా బాగు చేయవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం కూడా కృషి చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు రంగంలో వెనుకబడిన తరగతుల వారికి ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కల్పించాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, బిసి లకు సంబంధించి ఇప్పటికే విద్యలో కానీ, ఉద్యోగాలలో కానీ 29శాతం రిజర్వేషన్ ఉన్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని ఎందుకు చెప్పానంటే – వాస్తవంగా ఇప్పటి వరకున్న పరిస్థితి అది కాబట్టి. మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బిసిలకు అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పటి వరకు బిసిలకు సంబంధించి విద్య, ఉద్యోగాల విషయంలో తప్ప ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ లేదనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### హైదరాబాదు – కోదాడ జాతీయ రహదారిపై భూగర్భ మార్గాలు మరియు ఫ్లై ఓవర్ల నిర్మాణం

ప్రశ్న నెం. 2061(46)

శ్రీ కర్నె ప్రభాకర్,ఎం.ఎల్.సి.:-గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రమాదాలను నివారించడానికి హైదరాబాదు – కోదాడ జాతీయ రహదారిపై అండర్‌పాస్, ఫ్లై ఓవర్లను నిర్మించే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, ఏదైనా సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే 24 గంటల్లో పరిష్కరించాలనే ఆలోచన ఉన్న మంత్రిగారి నుంచి ఈ రకమైన సమాధానం రావడం మాకు అసంతృప్తిని కలిగించింది. కేంద్ర స్థాయిలో పోరాటం చేసి రాష్ట్రానికి 2600 కిలోమీటర్ల జాతీయ రహదార్లను తీసుకొచ్చిన ఘనత ఉన్న మంత్రిగారు మా చిన్న సమస్య మీద పై విధంగా చెప్పారు కాబట్టి ఆ భావనను వ్యక్తం చేశాం. చాలా సందర్భాలలో ఈ ప్రస్తావన తీసుకొచ్చాం. హైదరాబాదు నుంచి కోదాడ వరకున్న రోడ్డుపై జరిగే ప్రమాదాల నివారణ కోసం అండర్, టన్నెల్స్ గానీ, ఫ్లై ఓవర్స్ నిర్మిస్తారా అని అడిగాం. చౌటుప్పల్, చిట్యాల .. ఈ రెండు చోట్ల అండర్‌పాస్‌లు/ఫ్లై ఓవర్ల అవసరం చాలా ఉంది. మా మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి) గారు ఇప్పుడే సభలోకి వస్తున్నారు. వారు కూడా ఆ రోడ్డు మీద అనేకసార్లు ప్రయాణం చేస్తుంటారు. వారు, నేను కలిసి

ప్రయాణం చేస్తున్నపుడు ఆ రోడ్డు మీద ప్రమాదాలు జరిగిన సందర్భాలను చూశాం. మా విజ్ఞప్తి ఏమంటే – చౌటుప్పల్ మరియు చిట్యాల దగ్గర అండ్‌పాసులు లేకపోతే ఫ్లై ఓవర్లు నిర్మించాలని కోరుతున్నాం. ఆవిధంగా నిర్మించే అవకాశాలు లేవని మీరు భావిస్తే, చౌటుప్పల్ బైపాస్, చిట్యాల బైపాస్‌లకు అవకాశాలున్నాయి. ఈ రెండు ప్రాంతాలలో బైపాసులు ఏర్పాటు చేసి రోజూ జరిగే ప్రమాదాలను నివారించగలిగితే, ఆ కుటుంబాలను ఆదుకున్న వాళ్లం అవుతాం. దయచేసి ఆ సహాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ) : అధ్యక్షా, గతంలో కూడా నేను ఈ సబ్జెక్టు మీద సభలో మాట్లాడడం జరిగింది. సహచర సభ్యులు చెప్పినట్లుగా అక్కడ ఫ్లైఓవర్స్ అవసరం చాలా ఉంది. చౌటుప్పల్ మరియు చిట్యాల దగ్గర ఫ్లై ఓవర్స్ నిర్మించే విషయం కన్‌సెషనేర్ అగ్రిమెంటులో ఉండేది. జియంఆర్ వాళ్లు ఫోర్ లేన్ కాంట్రాక్టు చేసినపుడు బిఓటి టోల్ ప్రాజెక్టులో ఆ కన్‌సెషనేర్ అగ్రిమెంటులో ఈ రెండు ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టాలని ఉండేది. అప్పుడు నేను భువనగిరి పార్లమెంటు సభ్యునిగా ఉన్నాను. ఆ రెండు ప్రాంతాలు నా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ, నల్గొండ పార్లమెంటు సభ్యుని ద్వారా లేఖ పెట్టించి ఆ రెండు ఫ్లై ఓవర్లను రద్దు చేయించారు. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలిసే ఉంటుంది. అగ్రిమెంటు ప్రకారం, జియంఆర్ వాళ్లు చౌటుప్పల్ మరియు చిట్యాలలో ఫ్లై ఓవర్లు నిర్మించాలి. చౌటుప్పల్, చిట్యాలకు చెందిన లోకల్ బిజినెస్ పీపుల్ నన్ను అప్రోచ్ అయ్యారు. మా బిజినెస్ దెబ్బతింటుంది, మీరు ఆ ఫ్లై ఓవర్లను అవాయిడ్ చేయాలని కోరారు.

**10.40 ఉ.** చౌటుప్పల్ నుండి మునుగోడు, నారాయణ్‌పూర్ వెళ్తోంది, చిట్యాల నుండి ఇంకోదిక్కు పోతుంది. ఇక్కడ బిజినెస్ ముఖ్యం కాదు, ఒక ప్రాణం పోతే ప్రాణాన్ని వెనెక్కి తీసుకోలేము. రెండు పట్టణాలకి సంబంధించిన ప్రజల్ని దయచేసి మీరు ఈ ప్రపోజల్ తీసుకురావద్దని రెండు, మూడు నెలలు సముదాయించాను. ఈ సమస్యంతా నా నియోజకవర్గ (ఎం.పి.) పరిధిలోనిది అయినప్పటికీ, అప్పుడున్నటువంటి నల్గొండ ఎం.పి. ద్వారా ఢిల్లీలో పైరవీ చేపించి ఆ రెండు ఫ్లైఓవర్లను తీసివేయించడం జరిగింది. ఆ విషయం గౌరవ మంత్రివర్యులకి కూడా తెలుసు. As per agreement రెండు ఫ్లైఓవర్లు నిర్మించాల్సి ఉంది.

అధ్యక్షా, ఆ ఫ్లైఓవర్స్ రావాల్సిన చోట ఈ రెండు సంవత్సరాల్లో నా కళ్లముందు 20, 30 మంది చనిపోవడం జరిగింది. ఇతర ప్రాంతాల్లో గతంలో ప్రాజెక్టుల డిజైన్స్ తప్పు చేశామని రీ–డిజైన్ చేసి వాటి కొరకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము. కరీంనగర్ రోడ్డు వంకర, టింకర్లు ఉందని రీ–డిజైన్ చేయడం జరిగింది. కాబట్టి, చౌటుప్పల్, చిట్యాల దగ్గర రెండు ప్రాంతాల్లో ఒక్కొక్క ఫ్లైఓవరైనా నిర్మించాలి, లేదంటే రెండు పట్టణాలకు బైపాస్ సౌకర్యాలన్నా కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, 60 సంవత్సరాల్లో 2700 కిలోమీటర్ల జాతీయ రహదార్లు వస్తే, మన గౌరవ ముఖ్యమంత్రి గారు రెండున్నర సంవత్సరాల్లో 2,600కిలోమీటర్లు జాతీయ రహదార్లు తీసుకురావడం జరిగింది. నిజంగా అసాధ్యమైన పనిని, సుసాధ్యం చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎల్.బి. నగర్ చౌరస్తా నుండి ఉప్పల్ చౌరస్తా వరకు భూగర్భ మార్గాలైనా, ఫ్లైఓవర్స్ అయినా నిర్మించాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులని కోరుతున్నాను.

డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు - నిజామాబాద్) : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని జాతీయ రహదారి–44లో డిచ్‌పల్లి చౌరస్తా వద్ద తెలంగాణ విశ్వవిద్యాలయం ఉంటుంది. ఆ జాతీయ రహదారికి సుద్దపల్లి గ్రామం నుండి వాహనాలు వస్తుంటాయి. కానీ, అక్కడ కనీసం సర్వీస్ రోడ్డు కూడా లేకపోవడం వల్ల వారానికి ఒక ప్రమాదం జరుగుతుంటుంది. ఆ ప్రాంతంలో విశ్వ విద్యాలయం నుండి కూడా ప్రజల రాకపోకలు చాలా జరుగుతుంటాయి. ఈ విషయంలో హైవే అథారిటీకి కూడా లేఖ వ్రాయడం జరిగింది. దయచేసి అక్కడ ఒక సబ్‌వే నిర్మించి సర్వీస్ రోడ్డు వేయిస్తే ప్రమాదాలు నివారించవచ్చని మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకోవడం జరిగింది. వారు చెప్పకముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. అంతకుముందు జాతీయ రహదారి–9 ఉండేది, అది ఇప్పుడు జాతీయ రహదారి–65 అయింది. అప్పుడు ఈ ఫ్లైఓవర్ల నిర్మాణం ప్రారంభమైంది. కానీ, అప్పటి ప్రజాప్రతినిధులు ప్రజల కోరిక మేరకే కేంద్ర ప్రభుత్వం ఆ ప్రపోజల్‌ని తగ్గించి foot over bridgesకి తగ్గించి foot over bridges నిర్మాణం చేయడం జరిగింది. కానీ, ఇప్పుడు జరుగుతున్న ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను దృష్టిలో పెట్టుకొని అదే ప్రజా ప్రతినిధులు, అదే ప్రజలు చౌటుప్పల్, చిట్యాలలో బైపాస్‌లు గానీ, అండర్ పాసెస్‌లు గానీ కావాలని అడిగారు. గత ఆగష్టు మాసంలో చౌటుప్పల్, చిట్యాలలో

ఒక్కొక్క దానిని సుమారు రూ.25కోట్లతో అండర్ పాసెస్‌లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తప్పకుండా ఆ రెండు పట్టణాల్లో బైపాస్‌లు గానీ, అండర్ పాసెస్‌లు గానీ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అయినాసరే ఆ నిర్మాణాలు చేపడుతామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. ఎల్.బి. నగర్, ఉప్పల్ రోడ్ల నిర్మాణం కూడా అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ చూస్తుంది. మొన్ననే కేంద్ర మంత్రివర్యులను కలిసి రావడం జరిగింది. వాటిని కూడా నిర్మాణం చేయాలని రాష్ట్రప్రభుత్వ ఆలోచన ఉంది.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ రాజగోపాల్ గారు చెప్పినట్లుగా, వ్యాపారస్తులకు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో ఆ ఊరినుండే పోవాలనే ప్రతిపాదన చేశారని అన్నారు. చౌటుప్పల్ పట్టణం మీద ఆధారపడి చుట్టూతా దాదాపు 50 గ్రామాలుంటాయి. అలాగే చిట్యాల పట్టణం మీదకూడా దాదాపు 40 గ్రామాలు ఆధారపడి ఉన్నాయి. అయితే ఆ దారిలో విజయవాడకు వెళ్తున్న వారు గానీ, కోదాడకు వెళ్తున్న వారు గానీ కనీసం టీ కొరకు కూడా చౌటుప్పల్‌లో గానీ, చిట్యాలలో గానీ ఆగరు. కాబట్టి, ఈ బైపాస్ రోడ్డు రావడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులకు ఒక నయా పైసా కూడా ఇబ్బంది జరగదు. కాబట్టి, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా బైపాస్ తీసుకురావడం ఉత్తమమైనదిగా మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, అది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. తప్పకుండా గౌరవ సభ్యుల సూచనలను తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## ప్రభుత్వ పనులకు ఇసుక సరఫరా

ప్రశ్న నెం.1852(47)

డా. ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, గనులు & భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల కోసం సబ్సిడీ ధరలపై ఇసుకను సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌ.న సమాచార, సాంకేతిక విజ్ఞాన, గనులు & భూగర్భ శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- అ) పరిశ్రమలు, వాణిజ్య శాఖ యొక్క 08-01-2015 తేదీగల జి.ఓ.ఎం.ఎస్. నెం.3 మరియు 19-02-2015 తేదీగల జి.ఓ.ఎం.ఎస్. నెం.15 ప్రకారం I, II, III ఆర్డరు స్ట్రీమ్‌ల నుండి ఇసుకను ఉచితంగా సరఫరా చేయడమయింది.

i) జిల్లా కలెక్టరు లేదా ఎవరేని అధీకృత అధికారి జారీ చేసిన ధృవపత్రాలపై బలహీన వర్గాల గృహనిర్మాణ పథకాలు.

ii) సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధృవీకరించాల్సిన వాస్తవ ఆవశ్యకత ప్రాతిపదికన తమ స్వంత వినియోగం కోసం.

iii) సీనరేజి ఫీజు చెల్లింపుపై ప్రభుత్వ పనులలో ఇసుక స్థానిక వినియోగం కోసం.

ఆ) ప్రభుత్వం జారీ చేసినవి :-

i) I, II, III ఆర్డరు స్ట్రీమ్‌ల నుండి ఇసుకను సరఫరా చేయడానికి జిల్లా కలెక్టర్లకు సాధికారత కల్పిస్తూ 08-01-2015 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్. నెం.3, 19-02-2015 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్. నెం.15.

ii) స్థానిక వినియోగం కోసం IV, V & VI ఆర్డర్ స్ట్రీమ్‌ల నుండి ఇసుకను సరఫరా చేయడానికి జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చేందుకు నెం.1562/ఎం. I(1)/2016.

డా. ఆర్. భూపతి రెడ్డి : జి.ఓ.ఎం.ఎస్. నెం.3 మరియు జి.ఓ.ఎం.ఎస్. నెం.15 విడుదల చేసిన మాట వాస్తవమే. కానీ, 500 కంటే ఎక్కువ క్వారీలున్నప్పుడు కలెక్టర్ గారి దగ్గర అనుమతి తీసుకోవాలి. 500 కంటే తక్కువ క్వారీలుంటే ఆర్.డి.ఓ. వద్ద అనుమతి పొందాలని ప్రభుత్వ ఆంక్షలు ఉన్నాయి. ఈ ఇసుక తీసుకోవాలంటే నిజామాబాద్ విషయానికి వస్తే మంజీరా నది నుండి తీసుకోవాలని అంటున్నారు. అది మాకు దాదాపు 40కిలోమీటర్లు అవుతుంది. చిన్న, చిన్న పనులకు అంత దూరం నుండి తీసుకురావాలంటే ఎక్కువ కాస్ట్ అవుతోంది. దాంతో కొన్ని చోట్ల డబుల్ బెడ్‌రూంల నిర్మాణ ప్రాంతాలలో టెండర్సే వేయడం లేదు. కాబట్టి, వీలైతే మళ్లీ ఒకసారి గనులు & భూగర్భ శాఖ అధికారులతో సర్వే చేయించి దగ్గరున్నటువంటి ఇసుక క్వారీల నుండి ఇసుక పొందేందుకు అవకాశం కల్పిస్తే సి.సి. రోడ్లు గానీ, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనులు చేసుకోడానికి అవకాశం కల్పించిన వారు అవుతారని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, నిజంగా చెప్పాలంటే ఈ అంశం చాలా సీరియస్ అంశం.

ఎందుకంటే, ఉపాధి హామీ పనులతో టైఅప్ చేసి సిసి రోడ్లు ఇవ్వడం జరిగింది. ఇసుక చాలా కొరత ఉంది. వికారాబాద్ జిల్లాకి కరీంనగర్ లీడ్ ఇచ్చారు. కానీ, అక్కడికి వెళితే వారు ఇసుక ఇవ్వడం లేదు. ఇక్కడేమో 31వ తేదీ వరకు పనులు పూర్తి కావాలని డెడ్‌లైన్ పెట్టారు. కనీసం ఈ సి.సి. రోడ్లకైనా తక్షణమే ఇసుక అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, వరంగల్ (అర్బన్) జిల్లాలోని, ధర్మసాగర్ మండలంలో మేము మూడు గ్రామాలు (శోడిసి పల్లి, మల్లికుదుర్ల, ఉన్నెసాగర్) దత్తత తీసుకోవడం జరిగింది. అక్కడ సి.సి. రోడ్ల నిర్మాణానికి గానీ, మరుగుదొడ్ల నిర్మాణం కొరకు గానీ ఇసుక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇసుక కావాలని లేఖలు వ్రాసినా కూడా ప్రభుత్వం నుండి సరైన సహకారం అందడం లేదు. కాబట్టి, ప్రభుత్వ పనుల కొరకు ఇసుకని ఉచితంగా అందించే విధంగా గౌరవ మంత్రివర్యుల నుండి మరొక డైరెక్షన్ వెళితే బాగుంటుందని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మాచారెడ్డిలో పబ్లిక్ టాయ్‌లెట్స్ నిర్మించేందుకు కూడా ఇసుక ఇవ్వడం లేదని రెండు మాసాల క్రితం గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే గౌరవ మంత్రివర్యులు స్పందించి కామారెడ్డి కలెక్టర్ గారికి సమాచారం పంపించడంతో కలెక్టర్ గారు నాకు ఫోన్ చేసి ఇసుక పంపించేందుకు ఈరోజే ఉత్తర్వులు జారీ చేస్తున్నానని తెలియజేశారు. సంతోషం, గౌరవ మంత్రివర్యులు వెంటనే స్పందించినందుకు వారికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాల్వంచ, లచ్చపేట క్వారీ ఇసుక పనికిరాదని మేస్త్రీలు అంటున్నారు. ఈ క్వారీలు కేటాయించే విషయంలో కొంత confusion ఉంది. మేము అడిగిన క్వారీలు ఇవ్వడం లేదు, ప్రభుత్వం కేటాయించిన క్వారీ ఇసుక మేస్త్రీలు సరిగ్గా లేదని అంటున్నారు. ఎక్కడనో దూరం ఇస్తే, అది తీసుకువచ్చేందుకు రవాణా ఖర్చులే ఎక్కువ అవుతున్నాయి. కాబట్టి, ఎవరికైనా వారి, వారి దగ్గరున్నటువంటి ఇసుక క్వారీ ప్రొవైడ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, నేను మాట్లాడుతున్నది కొద్దిగా డీవియేషన్ అయినప్పటికీ, ఇసుక కుంభకోణం చాలా పెద్ద ఎత్తున అవుతున్నది. ఈ విషయంలో గౌరవ మంత్రివర్యులకి కూడా అనేక విజ్ఞాపన పత్రాలు కూడా ఇచ్చాం. ఏ గ్రామంలో ఇసుక త్రవ్వు తున్నారో ఆ గ్రామం ఇసుక ఆ గ్రామ అభివృద్ధి పనులకి ఉపయోగించడం లేదు. ఇసుక త్రవ్వకం కొద్దిగా కంట్రోల్ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. జి.పి.ఎస్. పద్ధతిని పెట్టాలని, రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాల్లో కొంతమంది రింగు లాగా ఏర్పడి సొసైటీ రూపంలో ఉపాధి హామీ పథకంగా తయారు చేసుకుంటున్నారు. ముఖ్యంగా మణుగూరు, భద్రాచలం ప్రాంతాల్లో చాలా ఇబ్బందులున్నాయి. కాబట్టి, ఈ ఇసుక త్రవ్వకం విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, మూసీనది మీద ఉన్నటువంటి శాలి గౌరారం మండలం జాజిరెడ్డి గూడెం ప్రాంతంలో ఇసుక త్రవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆ ప్రాంత ప్రజలు అక్కడ ఇసుక త్రవ్వకూడదని ఉద్యమాలు చేసిన సందర్భాలున్నాయి. ఈరోజుకి, ఈరోజు గౌరవ మంత్రివర్యులు అక్కడ ఎంక్వైరీ చేస్తే అక్కడ జరుగుతున్న అన్ని విషయాలు గౌరవ మంత్రివర్యుల దృష్టికి వస్తాయని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, ఇసుక త్రవ్వకాల అంశంపై గౌరవ సభ్యులు కొన్ని ముఖ్యమైన విషయాలు లేవనెత్తారు. గతంలో ఉన్నటువంటి ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో గానీ, మన రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి గానీ, ఏనాడు జరగనటువంటి ఇంజనీరింగ్ పనులు పెద్ద మొత్తంలో ఇప్పుడు జరుగుతున్నాయి. ఒకవైపు మిషన్ భగీరథ, ఒకవైపు మిషన్ కాకతీయ ఇంకోవైపు నీటిపారుదల ప్రాజెక్టులు, ఇంకోవైపు రోడ్లు, భవనాల పనులు, ఇంకోవైపు డబుల్ బెడ్‌రూం పనులు అలాగే పంచాయతీ రాజ్ శాఖ నుండి సి.సి. రోడ్ల నిర్మాణం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో పనులు జరుగుతున్నాయి. చరిత్రలో ఏనాడు ఇన్ని వేల కోట్ల రూపాయలతో ఒకేసారి, ఏక కాలంలో జరుగుతున్న దాఖలాలు గతంలో లేవు. ఇక్కడ అందరూ కూడా చాలా సీనియర్ సభ్యులున్నారు. కాబట్టి, వారికి తెలుసు. సహజంగానే డిమాండ్ ఎక్కువగా ఉన్న మాట వాస్తవం. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్రాడ్ పాలసీని తీసుకొని, ఆ బ్రాడ్ పాలసీలో భాగంగా మేము నిర్ణయించుకున్నది ఒకటే. అందులో ఏమనుకున్నామంటే, ప్రజలు ముఖ్యంగా సామాన్యులు ఎవరైతే ఇండ్లు కట్టుకుంటున్నారో, టాయ్‌లెట్స్ కట్టుకుంటున్నారో వారికి అసౌర్యం కలగకుండా అతి స్వల్ప ధరలో, గతంలో అందిన ధరకంటే తక్కువ ధరలో ఇసుక అందజేయాలనేది ఒక నిర్ణయం. రెండవది-ప్రభుత్వానికి రావాల్సిన రెవెన్యూ విషయంలో కూడా రాజీ లేకుండా ఎందుకంటే, ఇసుక జాతి సంపద, ఇది రాష్ట్రానికి, ప్రజలకి సంబంధించిన సంపద. ఒకవైపు

రెవెన్యూ పెరగాలి అలాగే ప్రజలకు ఇసుక తక్కువ ధరకు దొరకాలి. ఈ బ్రాడ్ స్పిరిట్‌లో కొత్త ఇసుక పాలసీని తీసుకువచ్చాము.

ఈ కొత్త ఇసుక పాలసీలో ప్రభుత్వం చేసిన మార్పులు, చేర్పుల వల్ల ఆదాయం ప్రభుత్వానికి ఎంతగా పెరిగిందో ఒక్కసారి మీరు గుర్తించాలని కోరుతున్నాను. 2007-08లో అప్పటి తెలంగాణ పది జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం రూ.96లక్షలు. 2008-09లో రూ.8.41కోట్లు, 2009-10లో రూ.9.57కోట్లు, 2010-11లో రూ.1.95కోట్లు మాత్రమే. 2011-12లో రూ.7.92కోట్లు, 2012-13లో రూ.10.88కోట్లు మాత్రమే. గడిచిన 2007 నుండి మొన్నటివరకు ఏనాడు కూడా ఒక్క సంవత్సరం కూడా రాష్ట్రప్రభుత్వానికి ఇసుకద్వారా సింగిల్ డిజిటికి మించిన ఆదాయం రాలేదు. కనీసం పది కోట్లు దాటలేదు. అంటే ఎక్కడికి పోయాయి ఈ నిధులన్నీ కూడా అంటే నేనేమి చెప్పాలి. ఇందాక గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మాఫియా అన్నారు, కొంతమంది రింగ్ అవుతున్నారని అన్నారు, సొసైటీలు అన్నారు. అధ్యక్షా, అది ఆనాటి పరిస్థితి. ఈరోజు ఆ పరిస్థితి లేదు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల 2012-13లో రూ.10కోట్లు స్యాండ్ రెవెన్యూ వస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2015-16లో 37 రెట్లు పెరిగి ఈరోజు రూ.375కోట్లు ఈరోజు స్యాండ్ పేరుతో ప్రభుత్వానికి రెవెన్యూ వచ్చింది. ఈ సంవత్సరం ఇంకా ఆర్థిక సంవత్సరం ముగియలేదు ఇప్పటివరకే రూ.440కోట్లు ఇసుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది, ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేవరకు ఇంకొక రూ.40కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నాము. అంటే, పాలసీని స్ట్రీమ్‌లైన్ చేసి కొంతమంది కాంట్రాక్టర్లకో, నాయకులతో ధారాదత్తం చేయకుండా సరిగ్గా నిర్వహిస్తే ప్రభుత్వానికి ఇంత ఆదాయం వస్తుంది. గౌరవ సభ్యులు సి.సి. కెమెరాలు పెట్టండి, జిపిఎస్‌లు వాడండి అని అన్నారు. జిపిఎస్‌లు వాడుతున్నాము, స్టాక్ యార్డ్‌లు పెట్టాము. స్టాక్‌యార్డ్‌లకి జియో ఫెన్సింగ్ పెట్టాము. టెక్నాలజీ వాడుతున్నాము. ఇంకా మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము. ఇంకా మొత్తానికి మొత్తం అయిపోయింది. అంతా అద్భుతంగా ఉంది, ఇంకా ఎక్కడా సమస్యలు లేవని నేను చెప్పను, ఇంకా సమస్యలున్నాయి. మేము వాస్తవ ప్రపంచంలో ఉన్నాము. ఇంకా కొద్దిగా సరిదిద్దాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఇచ్చిన లేఖకు వెంటనే స్పందించి ఎం.డి.సి.ని కూడా surprise inspectionకి వెళ్లమని చెప్పాను. గౌరవ ఎల్.ఓ.పి. గారు మాట్లాడుతూ వారికి అక్కడ ఇసుక రావడం లేదని అన్నారు. వెంటనే స్పందించి కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది.

చట్టం ప్రకారం ఆరు రకాలైన స్ట్రీమ్స్ ఉన్నాయి. ఒకటవ ఆర్డర్ స్ట్రీమ్ అంటే – ఒక చిన్న వాగు ఎక్కడినుండి అయితే ప్రారంభమవుతుందో దాని చివరి వరకు మొదటి ఆర్డర్ స్ట్రీమ్ అంటారు. సెకండ్ ఆర్డర్ స్ట్రీమ్ అంటే – రెండు చిన్న వాగులు కలిసి ఒక ప్రవాహ కాలువగా ఏర్పడి ముందుకు వచ్చే క్రమంలో దానిని సెకండ్ ఆర్డర్ స్ట్రీమ్ అంటాము. థర్డ్ ఆర్డర్ స్ట్రీమ్ అంటే – ఆ రెండు సెకండ్ ఆర్డర్ స్ట్రీమ్‌లు కలిసి ముందుకు పోయేదాన్ని థర్డ్ ఆర్డర్ స్ట్రీమ్ అంటాము. ఈ థర్డ్ ఆర్డర్ స్ట్రీమ్ వరకు అంటే – చిన్న వాగు గానీ, రెండు వాగులు కలిసేది గానీ, నాలుగు వాగులు కలిసేది గానీ, ఈ 1st, 2nd, 3rd order streamల విషయంలో చాలా స్పష్టంగా ఆర్డర్స్ ఇచ్చాము. ఈ 1st, 2nd, 3rd order streamలలో బలహీన వర్గాల గృహ నిర్మాణానికి, వారి టాయ్‌లెట్స్‌కి సంబంధించి గానీ ఉచితంగా ఇసుక ఇస్తున్నాము.

డబుల్ బెడ్‌రూం పథకం ఉంది. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలనే నిర్ణయం తీసుకున్నాము, దానికి అనుగుణంగానే ముందుకు పోతున్నాము. 4, 5, 6 లాంటి స్ట్రీమ్స్ ఏవైతే పెద్ద నదులుంటాయో, గోదావరి లాంటి స్ట్రీమ్స్. వాటికి సంబంధించి కూడా వెసులుబాటు కల్పిస్తూ 5 హెక్టార్ల వరకు నిర్ణయాధికారం కలెక్టర్లకే అప్పజెప్పాము.

**11.00 ఉ.** ఎందుకు ఆ విధంగా కలెక్టర్లకు అధికారాలు అప్పజెప్పామంటే, రాష్ట్రస్థాయిలో MDC కో లేదా సెక్రటరీకో దరఖాస్తు పెట్టుకుంటే, ఆ కాగితం అక్కడి నుంచి జిల్లా స్థాయికి రావాలి. దానికోసం వారాల తరబడి, నెలల తరబడి ఎదురు చూడాలి. ఎందుకు అటువంటి పరిస్థితి అని ఈ నిర్ణయాధికారం కలెక్టర్లకే అప్పజెప్పడం జరిగింది. తదనుగుణంగా ఇంత పెద్ద మొత్తంలో పనులు జరుగుతున్నాయి. ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలన్నీ తీసుకొని, వికేంద్రీకరించే ప్రయత్నం చేశాం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు డా. ఆర్ భూపతి రెడ్డి గారు మాట్లాడుతూ, మాకు 40 కిలోమీటర్ల దూరంలో మీరొక రీచ్ ఇచ్చారని అన్నారు. నేను మళ్లీ వారికి గుర్తు చేస్తున్నాను. వారి ప్రాంతంలో 1st order stream గాని, 2nd order stream గాని ఉన్నట్లయితే, తప్పకుండా అక్కడిక్కడే వారు వెంటనే తీసుకునే అవకాశముంది. గౌరవ సభ్యులు శ్రీ కె. యాదవరెడ్డి గారు మాట్లాడుతూ, మాకు వికారాబాద్‌లో ఇసుక విషయంలో ప్రాబ్లమ్ అవుతుందని చెప్పారు. అక్కడ ఎక్కడా కూడా ఇసుక లేదు. 1st

order, 2nd order, 3rd order streams చిన్న చిన్న వాగులు వికారాబాద్‌లో ఎక్కడ అయితే ఉన్నాయే, అక్కడ ఇసుక yield చాలా తక్కువగా ఉంది కాబట్టి, మేము మిడ్ మానేరు కేటాయించాం.

తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎక్కడికక్కడ మ్యాపింగ్ చేశాం. ఎక్కడ పనులు జరుగుతున్నాయి, ఎక్కడి నుంచి మనం ఇసుక డ్రా చేసుకునే అవకాశం ఉందనేది కలెక్టర్లకే నేరుగా ఉత్తరాలు రాసి... తదనుగుణంగా కార్యక్రమాలు తీసుకోవలసిందిగా ఆదేశాలిచ్చాం. ప్రస్తుతం కామారెడ్డిలో ఒక ఇసుక డిపోని టిఎస్ఎండిసి ఆధ్వర్యంలో ప్రారంభించాం. అలాగే మిడ్ మానేరు కూడా ఒక ఇసుక డిపో అలాట్ చేశాం. అక్కడ అవసరాన్ని బట్టి పక్కనే ఉన్న పలంచి వాగు, అప్పర్ మానేరు వాగు, మిడ్ మానేరు వాగు నుంచి తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించాం. గౌరవ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఈ సమస్య ఎక్కడెక్కడైతే ఉన్నదో, అక్కడ ఈ విధంగా చేస్తే బాగుంటుంది, ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది, దానితోపాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారికి అనిపిస్తే దాని గురించి కలెక్టర్లకు తెలియజేయండి. అలాగే ఆ కాపీ నాకు కూడా ఇచ్చినట్లయితే తప్పకుండా దానిని అమలు చేయించే బాధ్యతను తీసుకుంటానని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, శాలిగౌరారంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని చెప్పారు. అధ్యక్షా, నేను మళ్లీ చెబుతున్నాను. అక్రమంగా ఇసుక తరలిపోతుంటే, ఇంత పెద్ద ఎత్తున ఆదాయం రాష్ట్రప్రభుత్వానికి రాదు రాజగోపాల్ రెడ్డి గారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన డిపో తప్ప మా ప్రభుత్వం ఇచ్చింది కాదు. రెండవది – మా ప్రభుత్వం ఇచ్చిన రీచ్ కాదు, గత ప్రభుత్వం ఇచ్చిన రీచ్. తమరి ద్వారా గౌరవ సభ్యులకు నేను తెలియజేసేది ఏమిటంటే, అల్టిమేట్‌గా ఒక స్పష్టమైన విధానం తీసుకొని, ఒకవైపు రెవెన్యూ పెంచుకుంటూ సామాన్య ప్రజలకు సకాలంలో చౌకగా ఇసుక అందే విధంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. వారు మా దృష్టికి తీసుకొచ్చిన అంశాలు ఏవైతే ఉన్నాయో, వాటి పట్ల కూడా మా డిపార్ట్‌మెంట్ స్పందించి ఎక్కడికక్కడ మళ్లీ ఒకసారి కలెక్టర్లతో మాట్లాడి, ఇంకా ఏమైనా అదనంగా రీచ్‌లు క్రియేట్ చేయడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే 52 డీసిల్టింగ్ రీచ్‌లు, 37 సొసైటీల రీచ్‌ల వల్ల 7.61 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగింది.

గౌరవ సభ్యులు ఇసుక విషయంలో లేవనెత్తారు కాబట్టి ఈ ప్రభుత్వానికి ఉన్న మానవీయకోణం గురించి చెప్పవలసిన అవసరముంది. సమయానికి మా చందులాల్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. గతంలో ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరిగేది. పేరుకు గిరిజన సొసైటీల పేరు మీద తీసుకునేది, కాని కొంతమంది కాంట్రాక్టర్లు బినామీల పేరుతో పైసలన్నీ కొల్లగొట్టుకొని పోయేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, అక్కడ ఉన్న గిరిజన సహకార సంఘాలలో ఒక 37 సంఘాలను ఏర్పాటు చేశాం. అందులో 6,831 కుటుంబాలను చేర్చాం. అక్కడ మొత్తం 39,17,000 క్యూబిక్ మీటర్ల ఇసుకను వెలికి తీస్తే వచ్చిన రూ.24.10 కోట్లను అక్కడ ఉన్న 6,800 గిరిజన కుటుంబాలకు ఏజెన్సీ ప్రాంతంలో చెల్లించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది.

గతంలో ఈ డబ్బులన్నీ కూడా గిరిజన సహకార సంఘాలకు ఎవరో ఒక బినామి కాంట్రాక్టర్‌ను తీసుకొని ఆ పెద్దాయనకు ఇంత ముట్టజెప్పి, మొత్తం డబ్బులు కొల్లగొట్టుకొని పోయేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలో 7,000 కుటుంబాలకు నెలకు రూ.10,000 చొప్పున ఆదాయం వస్తోంది. ఇది ఈ ప్రభుత్వం తీసుకున్న పారదర్శకత వల్ల ప్రజలకు లభించిన సంపద అని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలను మేము స్వాగతిస్తాము. వస్తున్న ఆదాయానికి అభినందనలు. గత ప్రభుత్వ ఆనవాయితీఅని గౌరవ మంత్రిగారు ఏదైతే చెప్పారో, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి ఛాలెంజ్ చేస్తున్నాను. మారు వేషంలో వారు వెళ్లి రామానుజారం, బూర్గంపహాడ్ ప్రాంతంలో పర్యటించమనండి. వారికి నేను ప్రూవ్ చేయలేకపోతే, ఈ సభలో విధించే ఏ శిక్షకైనా నేను సిద్ధమే. వారు అంతా *** మాట్లాడుతున్నారు. ఒక బూర్గంపహాడ్ ప్రాంతం ఎమ్మార్వోని, ఒక స్పాన్సర్ అధికార పార్టీ పేరు చెప్పి... మీ అంతు చూస్తామని చెప్పారు. ఈ విషయాన్ని గనుక నేను ప్రూవ్ చేయకపోతే ఖమ్మం జిల్లా బార్డర్‌లో వారు ఏ శిక్ష విధించినా నేను సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : పొంగులేటి సుధాకర్ రెడ్డి గారూ, మంత్రిగారు మాట్లాడుతున్నారు. దయచేసి వినండి.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, నేను చాలా గౌరవంగా చెప్పాను సుధాకర్ రెడ్డి గారు. నేను అంకెలు చెప్పాను, సాధికారికంగా రాష్ట్ర ప్రభుత్వంలో ఒక బాధ్యత ఉన్న మంత్రిగా వారికి నేను 2007 సంవత్సరం నుంచి 2016 సంవత్సరం వరకు ప్రభుత్వానికి ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం, మేము తీసుకున్న చర్యలు, తద్వారా పెరిగిన

*** Expunged as ordered by the Chair.

ఆదాయం గురించి చెప్పాను. ఇంకో మాట ఏమి చెప్పానంటే, అంతా అయిపోయింది, అద్భుతాలు జరిగిపోతున్నాయి, ఎక్కడా అవకతవకలు జరగడం లేదు అని నేను చెప్పలేదు. నేను వాస్తవిక ప్రపంచంలో ఉండే మనిషిని. గతంలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే, వాటిని సరిదిద్దుకుంటూ పోతున్నాం కాబట్టే, మా ప్రభుత్వ ఆదాయం పెరిగింది. కాబట్టి ఇంకా ఏవైనా లొసుగులు ఉంటే సవరిస్తామని చెప్పాను.

రెండవది – ఇంతకుముందు నేను చెప్పిన లెక్క, గత ప్రభుత్వ హయాంలో 2007 సంవత్సరం నుంచి 2012 సంవత్సరం వరకు ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం. ఇప్పుడు నేను చెప్పబోయే లెక్క, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే వారిని పట్టుకొని కేసులు పెడితే వచ్చిన పెనాల్టీలు 2014–2015 సంవత్సరంలో రూ.3.45 కోట్లు. 2015–2016 సంవత్సరంలో 5,958 కేసులు పెట్టి రూ.11.83 కోట్ల ఆదాయం వచ్చిందంటే, గతంలో ఏ సంవత్సరంలో కూడా ఇసుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక ద్వారా గాని, మైనింగ్ ద్వారా గాని రాని ఆదాయం పెనాల్టీల ద్వారానే దాన్ని అధిగమించి తెచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. కాబట్టి.. మేము కఠినంగా లేము, పట్టించుకోవడం లేదు, ఉపేక్షిస్తున్నాం వంటి మాటలు చెప్పడం కరెక్ట్ కాదు.

మూడవది – ఈ సంవత్సరం అక్రమ ఇసుక రవాణా మీద 3,433 కేసులు పెట్టాం, రూ.5.40 కోట్ల ఫైన్ వచ్చింది. ఇంతకు ముందు గోదావరి ఇష్యూ గురించి వారు చెప్పారు. I will get the enquiry done. I am committing to you that I will get the enquiry done. మాకు ఎవరూ, ఏంటీ అనే తారతమ్యాలు లేవు. అక్కడ ఎవరున్నా, ఏ పార్టీ వారైనా తప్పకుండా కఠిన చర్యలు తీసుకునే దమ్ము మా ప్రభుత్వానికి ఉంది. ఆ పని చేసి చూపెడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రులను కోరేది ఏమిటంటే, మాటి మాటికి గత ప్రభుత్వాల హయంలో అని అంటున్నారు. గత ప్రభుత్వాలు యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వాలు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి దాదాపు 34 నెలలు పూర్తయింది. అంటే, సగం కాలమయిపోయింది.

ناچنا نہیں آیا تو آنگن ٹیڑھا ہے بول کر آج بھی ''پچھلی حکومت، پچھلی حکومت'' ---

గత ప్రభుత్వాలు అని అంటున్నారు. యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో ఉన్న మెజారిటీ పీపుల్, యంపిలు, యంయల్ఏలు పోరాడిన సంగతి అందరికీ తెలియదా?

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధ్యత కలిగి ఉన్న మంత్రులుగా మేము సమాధానాలు చెబుతున్నాం. గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఒక మంత్రిని *** సమాధానం చెబుతున్నారని అనడం మంచిదేనా ఎల్ఓపి గారు? తమరు గతంలో మంత్రిగా పని చేశారు. వారు మాకు సజెషన్స్ ఇచ్చే ముందు ఏమి మాట్లాడుతున్నారో అర్థం చేసుకొని మాట్లాడాలి. బాధ్యత ఉన్న మంత్రులు *** సమాధానం చెబితే మీరు పట్టుకోండి. ఇదిగో, మీరు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు, లేకుంటే ఇందులో తప్పులున్నాయి, మీ గణాంకాలు సరైనవి కావు... అని వారి దగ్గర సాక్ష్యాలుంటే ప్రొడ్యూస్ చేసి మమ్మలను నిలదీయాలి తప్ప, *** మాట్లాడుతున్నారు, *** సమాధానమిస్తున్నారు అనే మాట కరెక్ట్ కాదు.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నేను *** అని అనలేదు. అటువంటి పదం అని ఉంటే రికార్డులోంచి తీసేయండి.

మిస్టర్ ఛైర్మన్: మీరు *** మాట్లాడుతున్నారనే మాట అన్నారని గౌరవ మంత్రిగారు అంటున్నారు. మేము వాడలేదు, అవసరమైతే తీసేయండి అంటున్నారు. నేను అనేది ఏమిటంటే, అవసరమైతే తీసేయండి అంటే, ఏదో భిక్షం వేసినట్లు మాట్లాడకూడదు. పొరపాటు జరిగిందేమో, తీసేయండి అని చెప్పాలి. అదీ పద్ధతి. *** మాట్లాడుతున్నారు అనే పదం మీరు వాడారు. అది రికార్డులోంచి తొలగించబడుతుంది.

---

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చి దాదాపు మూడు సంవత్సరాలవుతోంది. గత ప్రభుత్వం అని వారు అంటున్నారు. గత ప్రభుత్వం అంటే అది ఆంధ్రప్రదేశ్.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ,

ناچنا نہیں آیا تو آنگن ٹیڑھا بول کر بول رہے ہیں۔

అని అన్నారు. వారి పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతూ, ఇంకా మాఫియా, అక్రమాలు జరుగుతున్నాయని

*** Expunged as ordered by the Chair.

మాట్లాడారు. మాఫియా అన్నప్పుడు మాకు చెప్పాలిగా అధ్యక్షా. ఎవరిది మాఫియా, ఎవరి హయాంలో నాయకులు దోచుకున్నారు, ఎవరి హయంలో కాంట్రాక్టర్లు బాగుపడ్డారు, ఎవరి హయాంలో జాతీయ సంపదను పంచి పెట్టారు, కొల్లగొట్టారు అని మేము కూడా చెప్పాలిగా అధ్యక్షా. చెప్పకుండా ఎట్లా ఉంటాం అధ్యక్షా. ఇవ్వాళ వారి మాట ఎట్లా ఉందంటే, 60 సంవత్సరాల్లో 45 సంవత్సరాలు వారే అధికారాన్ని అనుభవించారు.

میں شبیر بھائی سے کہنا چاہتا ہوں کہ ایک بات ہے سو چوہے کھا کے بلی حج کو چلی۔

వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు, వారు మాకు నీతులు చెబుతారా? చేయాల్సిన కుంభకోణాలు చేసి, చేయాల్సిన స్కాములు చేసి ఈరోజు వచ్చి ఇసుక కుంభకోణాల గురించి ఇక్కడ మాట్లాడుతారా? ఒక్కసారి వారు మాట్లాడేటప్పుడు నాలుగు వేళ్లు వారివైపు చూపిస్తాయని గుర్తుపెట్టుకోవాలి.

ఆనాడు మేమే పోరాటాలు చేశామని వారు అంటున్నారు. ఏం పోరాటాలు చేశారు అధ్యక్షా వాళ్లు. స్వపక్షంలోనే విపక్షం. అధికారంలో ఉంటారు, మంత్రులుగా ఉంటారు, ఇళ్లకు ఫైలు తెప్పించుకొని సంతకం పెడతారు, పైకి మాత్రం తెలంగాణకు అనుకూలంగా ఉంటామని అంటారు. వారు అడిగారు కాబట్టి నేను సమాధానం చెప్పాను. మాఫియా అన్నారు, ఇసుక మాఫియా అన్నారు కాబట్టి చెప్పక తప్పని పరిస్థితుల్లో చెప్పాను తప్ప, వారిని అనాలనే ఉద్దేశం మాకు లేదు. ఖచ్చితంగా మా ప్రభుత్వం పనితీరు బాగుంది కాబట్టే, ఈరోజు Ease of Doing Business లో గాని, రెవెన్యూ విషయంలో గాని, వృద్ధిరేటు విషయంలో గాని ముందుకు వెళుతున్నాం.

ناچنا نہیں آیا تو آنگن ٹیڑھا! ہم کو ناچنا نہیں آیا تو کیوں ریاست No.1 ہو رہی ہے؟ کیوں اوارڈس مل رہے ہیں؟ کیوں آج IT experts ہو رہے ہیں؟

అధ్యక్షా, వారు ఈరోజు ఎంతో ఎబ్బెట్టుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రం బాగుపడుతుంటే ఓర్వలేనితనం ఎందుకు అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షానికి? రాష్ట్రం బాగుపడుతుంటే హర్షించాలి, సహకరించాలి. ఒకాయన అంకెలు పెంచుతున్నారని అంటున్నాడు. గాంధీభవన్‌లో కూర్చొని పెంచే గడ్డాలు, మీసాలు కావు అంకెలు పెంచుకోవడానికి. సాధికారంగా చెబుతున్నాం. మేము చెప్పిన అంకెలు తప్పయితే, ఏ శిక్షకు అయినా సిద్ధం. ఇది బడ్జెట్ సమావేశం. బడ్జెట్ సమావేశంలో అంకెలతో రుజువు చేయమనండి తప్ప, ఇట్లాంటి గాలిమాటలు మాట్లాడితే కుదరదని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సబ్జెక్టును డైవర్ట్ చేశారు. తెలంగాణ ప్రాంతం అప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉండేది, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అయింది. ఛాలెంజ్ చేస్తున్నాను, వారు రైల్ రోకోలో సీతాఫల్‌మండి నుంచి పారిపోయిన ఘనత వార్తాపత్రికల్లో వచ్చింది. ఆ పేపరును కట్ చేసి ఇస్తాను. వారా ఉద్యమకారులు? పారిపోయిన వ్యక్తివి నువ్వు.....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి అందరూ కూర్చోవాలి. ప్రశ్న నెం.1909.

శ్రీ జి. జగదీష్ రెడ్డి ః అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు, ఇంతసేపు చర్చ జరిగిన దానికి ఒక మాట చెప్పాల్సిన అవసరముంది. గౌరవ ఎల్ఓపి గారు మాట్లాడుతూ, పారిపోయారు అనే మాట గౌరవ మంత్రి కెటిఆర్ గారిని చూపించుకుంటూ మాట్లాడారు. కెటిఆర్ గారు ఉద్యమ సమయంలో ఎన్నిసార్లు అరెస్టు అయ్యారో, సీతాఫల్‌మండిలో అరెస్టై, గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎన్ని గంటలు ఉన్నారో, ప్రతి ఒక్కరికి కూడా తెలుసు. ప్రజలు ఎవరిని పారదోలారో, ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో, అక్కడ కూర్చోబెట్టారు. ఎందుకు మాట్లాడుతారు అధ్యక్షా వారు.

(అంతరాయం)

గంటలు, రోజులు, వారాలైనా చర్చలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

## భద్రాద్రి సబ్ - క్రిటికల్ పవర్ ప్రాజెక్టు

ప్రశ్న నెం.1909 (48)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎం.ఎల్.సి.,లు:-గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) భద్రాద్రి ఉప-కీలక విద్యుత్తు ప్రాజెక్టును చేపట్టడానికి ప్రభుత్వం అనుమతిని పొందిందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇ) ఎప్పటిలోగా పనులను ప్రారంభించడమవుతుంది?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి);- అ) అవునండీ.

ఆ) 27-12-2016 తేదీ గల లేఖ నెం. 6-3-2015 ద్వారా ఉప-కీలక సాంకేతికతతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు (మండలం)లో 4X270 ఎండబ్ల్యు భద్రాద్రి థర్మల్ విద్యుత్తు స్టేషను

ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ విద్యుత్తు మంత్రిత్వ శాఖ ఆమోదాన్ని తెలిపింది. 20-01-2017 తేదీన జరిగిన సమావేశంలో నిపుణుల మదింపు కమిటీ పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ నుండి 2017, మార్చి చివరి నాటికి ఇది రావచ్చని ఆశించడమవుతుంది.

ఇ) పర్యావరణ క్లియరెన్సు అందిన వెంటనే, టిఎస్-ఐపాస్ ద్వారా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి ఏర్పాటు సమ్మతి కోసం ప్రతిపాదనలను సమర్పించడమవుతుంది. అది అందిన తర్వాత పనులను ప్రారంభించడమవుతుంది.

అయితే, ఈ సమాధానం పంపిన తర్వాత కొత్తగా కూడా డెవలప్‌మెంటు ఉంటుంది. ఇసిఎంఒఎఫ్ నుంచి సమాచారం ఇచ్చింది. స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కూడా 27వ తారీఖునాడు అనుమతి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరిగింది. ఏప్రిల్ 1వ తారీఖు నుంచి పని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, నేను 1989 సంవత్సరంలో ఎంఎల్ఏ అయి, ఎంఎల్ఏ నుండి మంత్రి అయి ఎన్నో సంవత్సరాల నుండి అక్కడ, ఇక్కడ హౌస్‌లో ఉన్నాము. తమరి ఆదేశాలను గౌరవించేవారిలో మేము ఒకరం. తమరు ఈ క్వశ్చన్ అయిపోయింది, నెక్స్ట్ క్వశ్చన్ అని అంటే, ఆన్సర్ అసంతృప్తిగా ఉన్నా కూడా తమరికి ఇచ్చే మర్యాద కొరకు కూర్చుంటుంటే, వారు మళ్లీ ఆ సబ్జెక్ట్‌ను తీసుకొచ్చారు. తమరి ద్వారా డిమాండ్ చేసేది ఏమిటంటే, మా సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఇసుక విషయంలో జ్యుడీషియల్ ఎంక్వైరీ మరియు హౌస్ కమిటీ వేయమని డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే, ఒకరికొకరు ఛాలెంజ్‌లు చేసుకోకుండా జ్యుడీషియల్ ఎంక్వైరీ మరియు హౌస్ కమిటీ వేసినట్లయితే, ఆ కమిటీల్లో మా సభ్యుడు ప్రూవ్ చేస్తానని, చేయని పక్షంలో, ఈ సభ ఏ శిక్ష విధించిన స్వీకరిస్తానని చెప్పారు. వారు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాబట్టి ఎంక్వైరీలకు తమరు ఆదేశాలివ్వండి. మేము నిరూపించకుంటే, దేనికైనా సిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నాను. లేకుంటే ఈ ఆన్సర్ అసంతృప్తిగా ఉంది, మమ్మల్ని బుల్డోజ్ చేస్తున్నారు, మా డిమాండ్‌లను వారు ఒప్పుకోవడం లేదు కాబట్టి ఈ సబ్జెక్ట్ మీద మేము వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

**11.20 ఉ.** **జనగాం పట్టణానికి బాహ్య వలయ రహదారి**

ప్రశ్న నెం. 2000 (49)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్. సి.:-గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) జనగామ పట్టణం చుట్టూ బాహ్య వలయ రహదారిని నిర్మించాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) పనులను ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- అ) అవునండీ

ఆ) దాదాపు 20 కిలోమీటర్ల మేరకు మూడు భాగాలుగా జనగామ పట్టణానికి బాహ్యవలయ రహదారిని ప్రతిపాదించడమయింది.

i) 9 కిలోమీటర్ల పొడవు గల బైపాస్‌ను యాదగిరిగుట్ట నుండి వరంగల్ రోడ్డుపై జనగామ వద్ద ఎన్‌హెచ్ఎఐ నిర్మిస్తున్నది. దీనిని నాలుగు వరుసలతో ప్రస్తుతమున్న ఎన్‌హెచ్ 163 యొక్క కుడివైపున భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) చేపట్టింది. పని పురోగతిలో ఉంది.

ii) జనగామ పట్టణానికి 4 కి.మీల పొడవుతో ఎడమవైపున మరో బైపాస్ రోడ్డు అంటే, జనగామ - దుద్దెడ - సిద్ధిపేట రోడ్డును హైదరాబాదు వైపు ఎన్‌హెచ్ — 163కు అనుసంధానిస్తుంది. ఇందుకోసం, ఆర్&బి అధికారుల ఎన్‌హెచ్ ద్వారా డిపిఆర్ తయారీలో ఉంది.

iii) పైరెండు బైపాస్‌లను కలిపే 7.00 కి.మీ.ల పొడవైన మిగిలిన భాగం అనగా జనగామ - దుద్దెడ — సిద్ధిపేట రోడ్డు ఎడమవైపు నుండి వరంగల్‌వైపు ఎన్‌హెచ్ 163 నిమిత్తం రాష్ట్రప్రభుత్వ నిధులలో నిర్మించడం కోసం పరిశీలనలో ఉంది.

పై మూడు భాగాలను జనగామ పట్టణానికి బాహ్యవలయ రహదారి పూర్తవుతుంది.

ఇ) సవివర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)తయారుచేసి, ఖరారు చేసిన తరువాత మరియు అవసరమైన మంజూరు, భూసేకరణ తరువాత పనిని ప్రారంభించడమవుతుంది.

(వాకౌట్ చేసిన కాంగ్రెస్ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు చేరుకున్నారు. )

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, గత 3 రోజుల క్రితం శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ కడియం శ్రీహరి, శ్రీ కె. తారక రామారావుగార్లు అసెంబ్లీ కమిటీ హాలులో రోడ్ల విషయం గురించి రెవ్యూ చేసి చాలా వరకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. జనగామ ORRలో ప్రమాదాల నివారణకు జనగామ పట్టణానికి ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు కోసం చేపట్టిన చర్యలేమిటి? అదే విధంగా ఈ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి కాగలదని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఇప్పుడు జరుగుతున్న 163 NHA యొక్క భాగం పనులను ప్రారంభించడం జరిగింది. రెండవ భాగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డిపిఆర్ తయారుచేస్తోంది. తప్పకుండా జనగాం పట్టణానికి ఇరుప్రక్కలా బాహ్యవలయ రహదారిని నిర్మించడానికి డెప్యూటి సియమ్‌గారి ఆధ్వర్యంలో రెవ్యూ కూడా జరిగింది. డిపిఆర్ తయారు చేసిన వెంటనే పనులును ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తెలంగాణలో అక్షరాస్యత రేటు

ప్రశ్న నెం. 1896 (50)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, కూచుకుంట్ల దామోదర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన ఉప - ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తెలంగాణ రాష్ట్రంలోని అక్షరాస్యత రేటు 75 శాతపు జాతీయ సగటు రేటుకిగాను 66 శాతం మాత్రమే ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో అక్షరాస్యత రేటును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉప - ముఖ్యమంత్రి (విద్యా) గారు (శ్రీ కడియం శ్రీహరి);- అ) అవునండీ. తెలంగాణ రాష్ట్రంలోని అక్షరాస్యత రేటు 73 శాతపు జాతీయ సగటుకు గానూ 66.54 శాతం ఉన్న విషయం వాస్తవమే.

ఆ) రాష్ట్రంలో అక్షరాస్యత రేటును మెరుగుపరచడానికి, ప్రభుత్వం రాష్ట్రంలో సర్వశిక్ష అభియాన్, సాక్షర్ భారత్ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నది. 6 — 14 సంవత్సరాల వయోవర్గంలోని పిల్లలను పాఠశాలల్లో చేర్చడం సర్వశిక్ష అభియాన్ లక్ష్యంగానూ, 15 సంవత్సరాలు ఆ పైబడిన వయోవర్గంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం సాక్షర్ భారత్ లక్ష్యంగా ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, అక్షరాస్యతలో నేషనల్ ఏవరేజ్ 73 శాతం ఉంటే తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 66 శాతం ఉందని విద్యాశాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు చెప్పారు. అక్షరాస్యతను పెంచడానికి తీసుకుంటున్న చర్యలకు సంబంధించి ఇచ్చిన సమాధానాలు అసంతృప్తిగా ఉన్నాయి. 2015-16, 2016-17వ సంవత్సరంలో లెక్కలను పరిశీలిస్తే దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారు. దీనికి గల కారణాలను పరిశీలిస్తే 17,303 పాఠశాలల్లో టాయిలెట్ల లేని కారణంగా, 11,334 పాఠశాలల్లో ఆటస్థల మైదానాలు లేని కారణంగా, 16,000 పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేని కారణంగా, 2,415 పాఠశాలలో కరెంటు, 444 మండలాలలో MEOలు లేరు. ఈ విధంగా వివిధ కారణాల వలన పిల్లల అటెండెన్స్ సంఖ్య తగ్గుతుంది. ఈ పిల్లల అటెండెన్స్‌ను పెంచడానికి నేను సూచించిన సలహాలు మరియు సభ్యుల సలహాలు కూడా తీసుకొని పిల్లలలో, తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లోకి పిల్లలను చేర్పించే విధంగా తగు చర్యలను, సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం 4,700 ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందుతున్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేయాలి, రాష్ట్ర ప్రభుత్వమే భర్తీ చేయాలని కాకుండా, తగు విధంగా ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా సర్వ శిక్షా అభియాన్‌లో ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన అసిస్టెంట్స్‌ను ఇస్తున్నారు కాబట్టి వారిని తీసుకోవాలని కోరుతున్నాను. అక్షరాస్యతలో నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలంటే అందుకు మీరు ఏం చర్యలను తీసుకుంటున్నారు, ఆ చర్యలను పేపర్, మీడియాల ద్వారా ప్రజలకు తెలిసేటట్లు తగు చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, అక్షరాస్యత పెరగడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలను తీసుకుంటుంది. జాతీయ విద్యా హక్కు చట్టంను పెద్ద ఎత్తున ప్రారంభించారు. ఎందుకు అది నీరు గారిపోయింది? సర్వశిక్షా అభియాన్‌లో ఎన్ని నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయాయి, యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ఎన్ని ఇచ్చారు, ఎన్ని ఇవ్వలేదు, మాధ్యమిక విద్యకు సంబంధించిన రూసా పథకం క్రింద ఎన్ని నిధులు కేంద్రం నుండి వచ్చాయి, సపోర్టివ్ మెకానిజమ్ ఏమిటి? Zero enrolement ఉన్న పాఠశాలలు ఎన్ని ఉన్నాయి, 0-10 మంది విద్యార్థుల వరకు ఉన్న పాఠశాలలు ఎన్ని? 10-20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు ఎన్ని? వీటిని ఆధారంగా చేసుకొని

తక్కువ సంఖ్య గల కొన్ని పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నారా? ప్రయివేటు స్కూల్స్‌లో ఫీజులను ఎలా నియంత్రణ చేస్తున్నారు? సమావేశాలు అయిన తరువాత అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి అఖిల పక్షం వారి యొక్క సలహాలను తీసుకోవాలని కోరుతున్నాను. విద్య చాలా ముఖ్యమైనది. వేలాది పాఠశాలల్లో మౌలిక వసతులు లేవు కాబట్టి, అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరుతున్నాను. ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించి ఏ విధమైన చర్యలను తీసుకుంటారు? ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను ఏ విధంగా పెంచుతారు? మేము ఏ సూచన చేసినా అక్షరాస్యత రేటును 80 శాతం వరకు పెరగాలనేదే మా ఆకాంక్ష. అన్ని విషయాలను వివరించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేని కారణంగా డ్రాప్ అవుట్స్ పెరిగిపోతున్నాయని గతంలో కూడా మంత్రిగారికి తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ఏ పాఠశాలల్లో తక్కువగా ఉన్నారో వారిని ఆ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో చేర్పించి తగినంత మంది టీచర్స్‌ను, మౌలిక వసతులను కల్పించడం ద్వారా పిల్లల అటెండెన్స్ పెరుగుతుందని సూచిస్తున్నాను. కేజీ నుండి పీజీ ఉచిత విద్య అనేది ఎన్నికల మ్యానిఫెస్టోలో పాపులర్ స్లోగన్. ఇది గ్రామ స్థాయి వరకు వెళ్లింది. ఒక మాములు ఆటోడ్రైవర్ కూడా మంచి ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలని చేర్పించాలని ఆలోచిస్తున్నారు, ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు ఉండవు, చదువు బాగా చెప్పరు అనే భావం కొన్ని సంవత్సరాలుగా ప్రజల్లో బాగా నాటుకుపోయింది. ఆ భావాన్ని తొలగించాలంటే ముఖ్యమంత్రి గారు శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారి నాయకత్వాన తీసుకున్న కె.జీ నుండి పీజీ విద్యను జయప్రదం చేయాలంటే పెద్ద ఎత్తున నిధులను విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో తగిన వసతులను, టీచర్స్‌ను భర్తీ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రశ్న అక్షరాస్యతకు సంబంధించినది. కానీ ఎల్ఓపిగారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు వాస్తవంగా సీనియర్ సభ్యులు. వారు విద్యా శాఖ పద్దుల పైన ప్రశ్నలు వేసినట్లు వేస్తున్నారు. అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న మాట వాస్తవం. దీని మీద శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది. ఎల్ఓపిగారు ఇంతకు ముందు అన్నారు గతం గురించి మాట్లాడుతారు అని. గతం లేకుండా వర్తమానం లేదు. స్వాతంత్ర్యం వచ్చి రేపు ఆగస్టు వస్తే 70 సంవత్సరాలు అవుతుంది. 70 సంవత్సరాల స్వాతంత్ర్యకాలంలో విద్యా రంగాన్ని ఏవిధంగా నిర్లక్ష్యం చేసారో, ఎవరు నిర్లక్ష్యం చేశారో మనం అర్థం చేసుకోవాలి. మన తరువాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు విద్యా రంగంలో అభివృద్ధి సాధించి, లిటరసీ లెవల్స్ పెరిగి, అఛీవ్‌మెంట్స్ పెరిగి 100 శాతం అక్షరాస్యను సాధిస్తే మనం సాధించలేక పోయాం. గత ప్రభుత్వాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వలన, విద్యా రంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించకపోవడం వలన, దీని పైన ఎక్కువగా పెట్టుబడులు పెట్టకపోవడం మూలాన మనకి ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది. గౌరవ ఎల్ఓపి గారు ఏమన్నారంటే రెండు సంవత్సరాలలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్ జరిగితే లిటరసీ రేటు ఏ విధంగా పెరుగుతుందని అడిగారు. అవి డ్రాప్ అవుట్స్ కాదు, ఇంతకు ముందు పాఠశాలల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ ఉండేది. 40 మంది విద్యార్థులను 80 మంది విద్యార్థులు ఉన్నట్లుగా చూపించేవారు. కాబట్టి ఆ సమస్యను రూపుమాపడానికి ఆధార్ కార్డును లింక్ చేయడం జరిగింది. ఈ ఆధార్‌ను లింక్ చేయడం వలన ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలో మొత్తం రెండు లక్షల మంది విద్యార్థులు బోగస్ అని తేలింది. అది మీకు ఎక్కువగా కనిపిస్తున్నది. ఆ సమాచారాన్ని మేమే ఇవ్వడం జరిగింది. గత లెక్కలలో 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు 60 లక్షల మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉన్నారని లెక్కలలో చూపించడం జరిగింది. ఇప్పుడు ఆధార్‌ను లింక్ చేయడం వలన 58 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ఖచ్చితంగా తేలింది. 2 లక్షల మంది విద్యార్థులు బోగస్ ఎన్‌రోల్‌మెంట్ అని తేలింది. అందులో 30 లక్షల మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో ఉన్నారు, మిగిలిన 28 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ, జిల్లా పరిషత్తు పాఠశాలల్లో ఉన్నారు.

చాలా పాఠశాలల్లో సరిపోయినన్ని టాయిలెట్లు లేవు. నేను శాసనసభలో విద్యాశాఖ పద్దు పైన సమాధానమిస్తూ అనేక అంశాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపరచాలని, పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయ ఖాళీలను కూడా భర్తీ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోవడం జరుగుతోంది. ఈనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా 529 గురుకుల పాఠశాలలను నిర్మించబోతున్నాం. దీనికి రూ.10,000 కోట్లను పెట్టుబడిగా పెట్టవలసి వస్తోంది. వీటితోపాటు దాదాపు 14,000 నుండి 15,000ల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్తగా ప్రారంభించబోతున్న గురుకుల పాఠశాలలకు 7,600 ఉపాధ్యాయ

పోస్టులను భర్తీ చేయడానికి తగు నోటిఫికేషన్‌ను విడుదల చేయమని TSPSCని ఆదేశించడం జరిగింది. కొంత మంది నిరుద్యోగులు వచ్చి జారీ చేసిన నోటిఫికేషన్‌లో విద్యార్హతలు NCTE నిబంధనలకు లోబడి లేవని, కాబట్టి వాటిని సడలించాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేసి , విద్యార్హతలను మాడిఫై చేసి ఏ జాబ్‌కు ఏ క్వాలిఫికేషన్స్ ఉండాలో నిర్ణయించి TSPSCకి లెటర్ రాయడం జరిగింది. అంతేకాకుండా నిన్న నేను శాసనసభలో కూడా చెప్పడం జరిగింది. 7600 గురుకుల పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులతోపాటుగా గౌరవ ముఖ్యమంత్రిగారు 8792 ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులను రిక్రూట్ చేయడానికి అవకాశం ఇచ్చారు. 15 రోజులలో, నెల రోజులలో భర్తీ చేస్తానని చెప్పను. తమరు కూడా మంత్రిగా పని చేశారు. ఇది చాలా సమయంతో కూడినది. అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేయడం, పరీక్షలు నిర్వహించడం, ఇంటర్వ్యూలు నిర్వహించడం, అనేక రకాల పనులు ఉంటాయి కాబట్టి, మినిమమ్ 6 నెలల సమయం పడుతుందని తెలియజేస్తున్నాను. 16,000 నుండి 17,000 మధ్యన ఉపాధ్యాయ పోస్టులను వచ్చే 6 మాసాలలో భర్తీ చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. జూన్15, 2017 నుండి ప్రారంభమయ్యే అన్ని పాఠశాలల్లో కూడా కనీసం ఒక్క టాయిలెట్ అయినా పని చేస్తదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి మీ అందరి సహకారం కూడా కావాలని కోరుతున్నాను. మీ, మీ నియోజక వర్గాలలో ఉన్న పాఠశాలలో టాయిలెట్లు పని చేయడం లేదని మీ దృష్టికి వస్తే దయచేసి పైన వివరించిన తేదీ తరువాత నా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. నీటి సౌకర్యం లేకపోతే తొట్లలో నీరు పెట్టి పని జరిగే విధంగా చూస్తామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ వేసవిలో వాటికి సంబంధించిన పనులలో ఉంటాము. పెద్ద ఎత్తున టాయిలెట్ల నిర్మాణం, రిపేర్‌లో ఉన్న టాయిలెట్లకు మరమ్మతులు చేయించడం వంటి కార్యక్రమాలను ఈ వేసవిలో చేయించడానికి నిర్ణయాలు తీసుకున్నాము.

అదే విధంగా అక్షరాస్యత విషయానికి వస్తే 5 -24 సంవత్సరాల వయసు గల విద్యార్థుల విషయంలో వాళ్ల ఎన్‌రోల్‌మెంటులో నేషనల్ ఏవరేజ్ కంటే హైయ్యర్ లెవల్లో ఉన్నాము. మన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 5-24 వయసు గల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో ఎక్కువగా ఉన్నారని నివేదికలో వెల్లడైంది. డ్రాప్ అవుట్ రేటు తగ్గింది. ఇది నేషనల్ ఏవరేజ్ కంటే ఎక్కువగా ఉన్నది. 25 సంవత్సరాల పైబడిన వారిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు ఉన్నారు. అందులో మహిళలు ఎక్కువగా ఉన్నారు. ఆ గ్రూప్ వారిని అక్షరాస్యులను చేస్తే తప్పకుండా జాతీయ సగటును సాధించే అవకాశం ఉందని, మేము ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసుకున్నాము. 2017, 2018 ఈ రెండు సంవత్సరాల లోపే ఖచ్చితంగా నేషనల్ ఏవరేజ్‌ను దాటే విధంగా తెలంగాణ రాష్ట్రంలో లిటరసీ లెవల్స్ పెంచుతామని ఈ సందర్భంగా మీ అందరికీ సవినయంగా తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే అడల్ట్ లిటరసీ కార్యక్రమాలలో మీరందరూ కూడా భాగస్వాములు కావాలని అభ్యర్థిస్తూ తమరి ద్వారా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ప్రైమరీ స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్, హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో కలిపి 58,66,786 విద్యార్థులు ఉన్నారని మంత్రిగారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 516 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. మూడు సంవత్సరాలలో మొత్తం పాఠశాలలో కేవలం 90,000 విద్యార్థులకు మాత్రమే సీటు దొరుకుతుంది. 58 లక్షల విద్యార్థులకు గాను కేవలం ఒక లక్ష విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్ దొరుకుతుంది. మిగిలిన 57 లక్షల విద్యార్థులకు ఏ విధంగా సీట్లు కేటాయిస్తారు. వారి గురించి ఏ కార్యక్రమాలు తీసుకుంటారు? పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పాఠశాలలను ప్రారంభించబోతున్నాము అన్నారు. ప్రారంభించే పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, లేదా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను తీసుకుంటారా? జూన్ 17, 2017 నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారు? మంచి విద్యను బోధించడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? మరియు పిల్లలకు అనుకూలంగా ఉండేలా ఎలాంటి భవనాలలో పాఠశాలలను ప్రారంభించబోతున్నారు? ఉపాధ్యాయులకు ఏ పద్ధతిలో జీతాలను ఇవ్వబోతున్నారు? మొదలగు విషయాలను వివరించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**11.40 ఉ.** డా. ఆర్. భూపతి రెడ్డిః అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో సర్వశిక్షా అభియాన్ పాఠశాలకు చెందిన 550 మంది పిల్లలు స్కూల్‌కి వెళ్లడం లేదు. వారిని బాల కార్మికులుగా ఉపయోగించుకుంటున్నారు. నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ చైల్డ్ లేబర్ యాక్టును ఖచ్చితంగా, పకడ్బందీగా అమలు చేసి, లేబర్ డిపార్టుమెంటు సమన్వయంతో విద్యాశాఖ వారు చర్యలు తీసుకుంటే, స్కూల్స్‌లో డ్రాపౌట్స్ కూడా తగ్గుతారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 529గురుకుల పాఠశాలతోపాటు, ఇంతవరకు 240 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. అవి కాక 192 మోడల్ స్కూల్స్ కూడా ఉన్నాయి. మరొక 391 KGBV పాఠశాలలు ఉన్నాయి. ఇవన్నీ కలిపితే దాదాపు 1350 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలు అన్నీ కూడా ఒక రకంగా రెసిడెన్షియల్ మరియు సెమీ రెసిడెన్షియల్ సిస్టంలో నడుస్తున్నాయి. దాదాపు ఏడు లక్షల మంది పేద, బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం ఈ గురుకుల పాఠశాలల ద్వారా జరుగుతున్నది. గౌరవ ఎల్ఓపిగారు అడిగారు మీరు ఇంత పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలు ప్రారంభిస్తున్నారు, వాటికి అవసరమైన భవనాలు, టీచర్లు ఎలా అని. ప్రస్తుతానికి చాలా పాఠశాలలు టెంపరరీ అకామడేషన్‌తో నడిపిస్తున్నాము, అది దొరకని చోట existing schoolsలోనే ఈ పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయి. గౌరవ ఆర్థికమంత్రిగారు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఈ Social Welfare Residential Schools కొరకు దాదాపు రూ.1,100 కోట్లను కేటాయించడం జరిగింది. మౌలికవసతుల కల్పనకు అనుమతులు ఇస్తూనే, ఈ పాఠశాలలను 5,6,7 తరగతులతో ప్రారంభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని మనవి చేస్తున్నాను. రాబోయే రెండు, మూడేళ్లకి అన్ని పాఠశాలలకు పక్కా భవనాలు సిద్ధమవుతాయి. అన్ని పాఠశాలలకు రెగ్యులర్ టీచర్లు కూడా ఉంటారని మనవి చేస్తున్నాను. ఒకవైపు ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పటిష్టం చేస్తూ, నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తూనే రెండవ వైపు జిల్లా పరిషత్ మరియు గవర్నమెంటు స్కూల్స్‌ను కూడా బేసిక్ ఫెసిలిటీస్ ఏర్పాటుచేసి, రెగ్యులర్ టీచర్లను కూడా నియమించి, విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, జాతీయ విద్యా హక్కు చట్టాన్ని ఎందుకు నీరు గార్చవలసి వచ్చింది? మీ పార్టీ మేనిఫెస్టోలో 2013-14 నలభై లక్షల మంది పిల్లలకు అవసరమైన ఆరువేల గురుకుల పాఠశాలలను ప్రారంభించాలి. అంటే కెజి టు పిజి అనే సబ్జెక్టును పక్కన పెట్టి, గురుకుల పాఠశాలల్లో, సర్వమత సమభావంతో అందరినీ ఒక చోట పెట్టి, జాతీయ సమగ్రతని దృష్టిలో పెట్టుకుని చేయవలసిన పరిస్థితి. ఎస్సీ, ఎస్టీ, బిసి లేదా మైనారిటీగాని అన్ని వర్గాలకు, ఇబిసితో సహా, నాణ్యమైన విద్యను అందిస్తామని మీరు మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారు. కాని నేను అనేది 40,000 గురుకుల పాఠశాలలను, 40 లక్షల మంది విద్యార్థుల కొరకు ఏర్పాటు చేస్తామన్నారు. మీరు ఆ దిశలో ఏమి అడుగులు వేస్తున్నారు? జాతీయ సమైక్యత, సమరస భావం కొరకు అందరినీ ఒక దగ్గర, గురుకుల పాఠశాలలో పెట్టి, నాణ్యమైన విద్యను అందించడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇన్ని కేటగిరీలు ఎందుకు అనే విషయాన్ని నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఫోకస్డ్ అప్రోచ్ ఉండాలి అనే దృష్టిలో భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు రాజ్యాంగంలో ఈ వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ల ఆధారంగా గతకాలం నుంచే ఈ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఉన్నాయి. అయితే అన్నిటిని ఒకే గొడుగు క్రిందకు చేర్చి, జనరల్ రిజర్వేషన్ పెడితే ఎలా ఉంటుందని మేము ఆలోచించి, రెండు రకాల సమస్యలు వచ్చినాయి. ఒకటేమో ఆ వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చింది. మా ఫోకస్ మిస్ అవుతాము, మాకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి మాకు రాజ్యాంగం కొంత రైట్ కల్పించింది. మా రైట్ మీరు ఎలా తీసివేస్తారు, మా గురుకుల పాఠశాలలు మాకే ఉండాలని వారు విభేదించారు.

రెండవదేమో మనము బడ్జెటరీ సపోర్టు విషయంలో కూడా మనకు కేంద్ర ప్రభుత్వం నుండి కొంత ఫండింగ్ వస్తుంది. అందరినీ ఈ విషయంలో ఎలా కలుపుతారనే ఒక సమస్య వచ్చింది. అనవసరంగా లీగల్ లిటిగేషన్స్, రాజ్యాంగపరమైన ఇబ్బందులు రావద్దని, ఆ ఫోకస్డ్ అప్రోచ్ ఉండాలని, కెజి టు పిజిలో భాగంగా, ఈ కొత్త గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరుగుతున్నది. ఐదవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు, రెసిడెన్షియల్ సిస్టంలో, ఇంగ్లీషు మీడియంలో, చక్కటి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో అంగన్‌వాడీలను కూడా తీసుకువచ్చి, ప్రాథమిక పాఠశాలల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి, అంగన్‌వాడీలను ప్లే స్కూల్స్‌గా కన్వర్ట్ చేసి, విద్యను అందించాలనే ఆలోచన ఉంది. అంతేకాకుండా, ఈ బడ్జెట్‌లో యూనివర్శిటీలకు మౌలిక వసతుల కొరకు, బ్లాక్ గ్రాంట్‌లకు, శాలరీస్ కొరకు అదనంగా రూ.400 కోట్లను తెలంగాణ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఏది ఏమైనా కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పైన అందరమూ దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందరూ కూడా సహకరించవలసిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేసినప్పుడే భావి తరాలకు మనం న్యాయం చేసిన వారమవుతామని మనం మరిచిపోకూడదని తెలియజేస్తున్నాను.

దయచేసి ప్రభుత్వ పాఠశాలలు పని చేయడం లేదు, ఇవి ఇట్లా

ఉన్నాయి, అవి అట్లా ఉన్నాయనే విమర్శలు మానుకుని, ప్రభుత్వం చేసే కృషిని గుర్తించమని కోరుతున్నాను. నేను మరొక విషయం కూడా చాలా స్పష్టంగా చెబుతున్నాను. 15 జూన్,2017 తరువాత స్కూల్స్‌లో పాఠ్య పుస్తకాలు లేకుంటే బాధ్యత నాది. స్కూళ్లలో యూనిఫారాలు లేకుంటే బాధ్యత నాది. స్కూళ్లలో టాయ్‌లెట్లు లేనట్లయితే కూడా బాధ్యత నేను తీసుకుంటానని మనవి చేస్తున్నాను. అదే విధంగా రెగ్యులర్ టీచర్స్ వచ్చేవరకు ప్రతి పాఠశాలలో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసే బాధ్యతను కూడా మేము తీసుకుంటాము. దయ చేసి మీరందరూ సహకరించండి. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. మీరంతా విద్యా వ్యాప్తి పట్ల, విద్యా అభివృద్ధి పట్ల కన్సర్న్ కూడా చూపిస్తున్నారు. అందరం కలిసి తెలంగాణను విద్యారంగంలో నెంబర్ 1 స్టేట్‌గా చేసేందుకు కలిసిరావాలని కోరుతూ, మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ అవర్ పూర్తయింది. Now Special Mentions. స్పెషల్ మెన్షన్లు ఎక్కువగా ఉన్న దృష్ట్యా, దయచేసి సభ్యులు సబ్జెక్టును మాత్రమే చదివి, వినిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

A) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: ఓరుగల్లు జిల్లా, ఏకశిలా నగరంలో ఉన్నటువంటి ప్రతాపరుద్ర ప్లానిటోరియం నేడు పనిచేయకపోవడం వల్ల, విద్యార్థులకు, పర్యాటకులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. కాబట్టి ఆ ప్లానిటోరియాన్ని పునరుద్ధరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా, ఉన్నట్లయితే ఎప్పటిలోగా దానిని పునరుద్ధరిస్తారనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా ఆ ప్లానిటోరియం పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

B) డా. ఆర్. భూపతి రెడ్డి: అధ్యక్షా, ఒక డాక్టరుగా, సర్జన్‌గా నాకు 20 సంవత్సరాల అనుభవం ఉంది. ఈ రోజు మహారాష్ట్రలో డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని, కొందరు వైద్యులను సస్పెండ్ చేయడం జరిగింది. అయితే ఈ రోజు పేపర్లో చూసాను, తెలంగాణలో కూడా వైద్యులు సమ్మె చేయాలని ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చినట్లు తెలిసింది. వారిలో 171 మంది ఆంధ్రాప్రాంతానికి చెందిన వైద్యులు ఉన్నారు. వారిని వెంటనే తమ స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని వారు కోరుతున్నారు. దానిని కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే దేశం మొత్తం మీద మెడికల్ ఫెటర్నిటీ ఒకే విధంగా ఉంది. గతంలో రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ప్రైవేట్ నర్సింగ్ హోంల ప్రొటెక్షన్ కొరకు ఒక చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. అది సరిగా అమలు కావడం లేదు. నేడు చాలా మంది డాక్టర్లు భయాందోళనలతో ఉన్నారు. ఎవరు, ఎప్పుడు తమ మీద అటాక్ చేస్తారోనని వారు భయపడుతున్నారు. హెల్మెట్ పెట్టుకుని, ప్రాక్టీస్ చేసే విధంగా పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, ఆ చట్టం పూర్తిస్థాయిలో అమలుకావాలనే డాక్టర్లయొక్క డిమాండుని పరిశీలించినట్లయితే, రాష్ట్రంలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, అది పరిష్కరింపబడే విధంగా ప్రయత్నం చేస్తాము.

C) శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, సాక్షర భారత్ కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన విషయం ఇది. మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకుని, చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

G.O. No.203 and 8071, Date 8-9-2010లో జారీ చేయబడింది. మండల కోఆర్డినేటర్లు దాదాపు 443 మంది, గ్రామ కోఆర్డినేటర్లు 17,835 మంది కాంట్రాక్టు బేసిస్‌లో నియమించబడ్డారు. వారికి వేతనాలు పెండింగ్‌లో ఉండడం ఒక అంశం, రెండవది వారు ప్రభుత్వం తలపెట్టే ప్రతి కార్యక్రమంలో పూర్తి భాగస్వాములవుతూ, గ్రామాలను అడాప్ట్ చేసుకుని తమతమ విధులు నిర్వర్తిస్తుంటారు. అది సమగ్రకుటుంబ సర్వే కావచ్చు, గ్రామ జ్యోతి కావచ్చు, లేదా ఆసరా పథకం కావచ్చు, హరిత హారం కావచ్చు. అంటే ప్రతి కార్యక్రమంలో వాళ్ల ఇన్‌వాల్వ్‌మెంటు ఉంటున్నది.

మండల కోఆర్డినేటర్‌కు నెలకు రూ.6,000, గ్రామ కోఆర్డినేటర్‌కు రూ.2,000 మాత్రమే వస్తున్నది. వాళ్లు పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి సేవలందిస్తున్నారు. మంత్రిగారికి నేను మనవి చేసే విషయం ఏమిటంటే వాళ్లంతా దాదాపు ముప్పై ఐదు సంవత్సరాల వయసు పైబడిన వారే. ఎం.ఎ. ఎం.యిడి.లు చేసినవాళ్లే. వారికి నేడు మరొక ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం లేదు కాబట్టి, వారికి విశ్వాసం కలిగే విధంగా, కుటుంబ పోషణకు ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా, సుస్థిరమైన పద్ధతిలో ఒకమంచి జీతాన్ని వారికి నిర్ణయించినట్లయితే, వారి జీవితాల్లో వెలుగునింపిన వారవుతారు కాబట్టి, తమరి ద్వారా ఇక్కడున్నటువంటి మంత్రిగారిని, అలాగే

ముఖ్యమంత్రిగారిని ఈ విషయంలో చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, విషయాన్ని నోట్ చేసుకున్నాము. ప్రభుత్వపరంగా పరిశీలిస్తాము.

D) శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, ఈ స్పెషల్ మెన్షన్‌ని మంత్రిగారు శ్రద్ధగా విని, నోట్ చేసుకున్నాము, చర్యలు తీసుకుంటాము అని చెప్పడమే కాకుండా, వారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నమస్తే తెలంగాణ పేపర్‌లో ఈ రోజే "ఎర్ర రాయి, నల్ల దందా" అనే శీర్షికతో ఒక ఆర్టికల్ వచ్చింది. వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూములు మొత్తం దీనికి టార్గెట్‌గా మారాయి. ఇక్కడ మైనింగ్ మినిస్టర్‌గారు ఉంటే బాగుండేది. ప్రభుత్వ భూములను కొల్లగొట్టాలని, రాత్రికి రాత్రే అక్కడ మిషన్లను దింపి, మొత్తం ఎర్ర రాయిని తవ్వేసి, తెల్లారేసరికి అక్కడ ఏమీ ఉండదు. ఆ రాయి ఎక్కడికి చేరాలో అక్కడికి చేరిపోతుంది. ఈ విషయాన్ని గమనించిన ఒక పోలీసు అధికారి వెంటనే స్పందించి పోలీసు ఉన్నతాధికారులకు, రెవెన్యూ అధికారులు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. అయినా ఎవరూ చర్యలు తీసుకోవడం లేదు.

నేను ప్రత్యేకంగా తమరి దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే మనం ఈ హౌస్‌లో దాదాపు 150, 200 స్పెషల్ మెన్షన్లు ఈ పాటికి వచ్చి ఉంటాయి. వాటిపైన చర్యలు ఎంతవరకు ఉంటాయనే విషయం గురించి నేను మాట్లాడను. నేను ప్రస్తావించిన నాలుగు అంశాల గురించి ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు లేవు. ఈ స్పెషల్ మెన్షన్ల గురించి నేనొక ప్రశ్న వేసాను– అసలు ఎన్ని స్పెషల్ మెన్షన్లు వచ్చాయి, ఎన్నిటిపైన చర్య తీసుకున్నారనే విషయం గురించి. దురదృష్టవశాత్తు ఆ ప్రశ్న రాలేదు. కాబట్టి అధ్యక్షా, మీరు నా రెస్క్యూకి రావాలి. ఈ స్పెషల్ మెన్షన్ల ప్రొవిజన్‌ని అయినా తీసివేయండి. లేదా దానికి గౌరవించండి.

ఇక ప్రస్తుత విషయానికి వస్తే, ఇరవై ఫీట్ల ఉన్న దారికి, రెండు పక్కలా వంద ఫీట్ల గోతులు తవ్వారు. అందులో పడి, జనం ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నేను కూడా స్వయంగా కంప్లయింట్ చేసాను. పదహారు ఎకరాల భూమిలో 160 ఫీట్ల వరకు మట్టిని తవ్వుకుపోయారు. ఇది ప్రభుత్వ భూమి. ఎవరూ పట్టించుకునేవారు లేదు. నేను చేసిన కంప్లయింట్ మేరకు నిన్న ఆ విషయం కోర్టుకి వచ్చింది. ప్రభుత్వం దీనిని చాలా తీవ్రంగా పరిగణించి, ఈ ఇల్లీగల్ మైనింగ్‌ని తక్షణమే అరికట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు శాసన మండలిలోగాని, శాసన సభలో గాని, స్పెషల్ మెన్షన్ల ద్వారా లేవనెత్తిన అంశాలు అసెంబ్లీ సెక్రటేరియట్ ద్వారా చీఫ్ సెక్రటరీకి వెళతాయి. అక్కడనుండి వారు సంబంధిత శాఖలకు పంపుతారు. ఆ శాఖలు తదుపరి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏది ఏమైనా సభ్యులు చాలా కన్‌సర్న్‌తో ఒక సమస్యను లేవనెత్తారు. తప్పకుండా నేను సంబంధిత మంత్రిగారితో మాట్లాడతాను. అవసరమైతే సంబంధిత శాఖ అధికారులతో కూడా చర్చించి, ఈ విషయంలో తీసుకున్న చర్యల గురించి గౌరవ సభ్యులకు తెలియజేస్తానని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, యాదవరెడ్డిగారు చాలా సీనియర్ సభ్యులు. సభ్యులు స్పెషల్ మెన్షన్ ఇచ్చిన తరువాత మంత్రులు నోట్ చేసుకున్నామని చెబుతున్నారు. కాని ఈ మూడు సంవత్సరాలలో మాకు ఒక్కసారి కూడా సమాధానం రాలేదు. అంశాన్ని లేవనెత్తిన సభ్యులకు వ్రాత పూర్వకంగా సమాధానం వచ్చే విధంగా మీరు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యుల యొక్క ఆవేదనను పరిగణనలోకి తీసుకొని, ఇంతకుముందు సభ్యులకు ఆన్సర్లు వారి ఇంటికి చేరే విధంగా ఉండేది. చేరిన వారు కూడా తమకు సమాధానం అందినట్లు చెప్పలేదు కాబట్టి, చేరిందా, చేరలేదా మా నోటీసులో లేదు కాబట్టి, ఇకమీదట వచ్చే స్పెషల్ మెన్షన్ల సమాధానాలు అన్నీ కూడా అసెంబ్లీ సెక్రటేయట్‌కు ఒక కాపీ అందే విధంగా చర్యలు తీసుకోవడానికి, ప్రభుత్వంతో మాట్లాడి, నా వంతు ప్రయత్నం చేస్తాను.

E) శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, అనేక సందర్భాలలో అనేక అంశాల గురించి నేను కూడా స్పెషల్ మెన్షన్లు ఇవ్వడం జరిగింది. మా యాదవరెడ్డి అన్న చెప్పినట్లు, షబ్బీర్ భాయి చెప్పినట్లు, మేము స్పెషల్ మెన్షన్లు ఇస్తున్నాము కాని, అవి ఎక్కడికి పోతున్నాయో తెలియదు.

నిజామాబాద్ జిల్లా, బోధన్‌లో రైస్ మిల్లర్లు, అధికారులు కుమ్మక్కయి, ప్రభుత్వ పన్నులు ఎగవేస్తూ, ఖజానాకు గండికొడుతున్నారు. ఈ విషయంలో కొందరు అధికారుల మీద మాత్రమే చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగస్వాములైన వారందరిపైనా చర్యలు తీసుకోవలసి ఉంది. కేవలం కమర్షియల్ ట్యాక్సు అధికారుల పైన మాత్రమే చర్యలు తీసుకున్నారు. ఈ విషయంలో పోలీసు విచారణ జరిపించినట్లయితే ఎవరు, ఎంత పన్ను ఎగవేసారనే విషయం బయటపడుతుంది. రైస్ మిల్లర్ల పైన కేసులు

బుక్ చేసి, ఎఫ్.ఐ.ఆర్ ఫైల్ చేసి, విచారణ జరిపించినట్లయితే ప్రభుత్వానికి కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉందనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి గౌరవ ఉపముఖ్యమంత్రి ఈ అంశాన్ని సంబంధిత మంత్రులకు పంపి, వారు కూడా కొంచెం చొరవ తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

12.00 మ.

F) శ్రీ యం.యస్.ప్రభాకర్ రావుః అధ్యక్షా, గతంలో కూడా నేను ఈవిషయాన్ని ప్రస్తావించాను. తప్పుడు సమాచారం ఇచ్చి, సభను తప్పుదారి పట్టించిన అధికారుల మీద మనం ఏ చర్య తీసుకోవచ్చు? ఫస్ట్ సెషన్‌లో, సెకండ్ సెషన్‌లో కూడా ఈవిషయాన్ని అడిగాను. రాజీవ్ రహదారి నిర్మాణంలో ఏమైనా అవకతవకలు జరిగాయా? అన్నది ప్రశ్న. దానికి సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ గారి సమాధానం ఏమంటే – ఎలాంటి అక్రమాలు జరగలేదని. పనులు బాగా జరిగాయని హౌస్ కమిటీకి కూడా చెప్పడం జరిగింది. హౌస్ కమిటీ ఒక ఇరవై సార్లు ఆ రాజీవ్ రహదారిని పరిశీలించడానికి వెళ్లడం జరిగింది. హౌస్ కమిటీ తన రిపోర్టులో చాలా క్లియర్‌గా చేసిన అబ్జర్వేషన్స్ ఏమంటే .... I am reading out the contents of the Report of the House Committee – "The Committee expresses its shock over the negligent attitude on part of the Officials of the Roads & Buildings Department. The Committee, even after continuous persuasion, could not get any information regarding the details of note-file and Minutes of the Financial Evaluation Committee." దీనికి సంబంధించిన నోట్ ఫైల్ కావాలని హౌస్ కమిటీ అడిగితే, మాదగ్గర నోట్ ఫైల్ లేదు, ఎక్కడో వెళ్లిపోయిందని వేగ్‌గా ఆన్సర్ ఇస్తే, దీని మీద ఏమి చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసిన అవసరం ఉంది. రాజీవ్ రహదారిలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని రిపోర్టులో చెప్పారు. The Report further says – "These sharp curves with no visibility are root cause of the accidents on this road. During the visit of House Committee on this road, the Committee interacted with few Police Officials and as per their conversation, Shamirpet Police Station alone…." హౌస్ కమిటీ అబ్జర్వేషన్స్ చాలా ఉన్నాయి, తప్పు సమాచారం ఇచ్చారు కాబట్టి అధికారులపై ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, రాజీవ్ రహదారికి సంబంధించి హౌస్ కమిటీకి అధికారులు ఒక రకమైన సమాచారం ఇచ్చారు, గౌరవ సభ్యులు అదే అంశానికి సంబంధించి ఈ సభలో లేవనెత్తిన ప్రశ్నకు ఇంకొక రకంగా సమాధానం ఇచ్చారు, two different versions తో డిపార్టుమెంటునుంచి సమాధానం వచ్చింది, బాధ్యత లేకుండా చేశారు, వారి మీద ఏమి చర్యలు తీసుకుంటారని అడిగారు. వాస్తవానికి హౌస్ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేశారు, కౌన్సిల్ దాన్ని యాక్సెప్ట్ చేసింది. ఒక రకంగా అది closed matter. అయినా కూడా వారు లేవనెత్తిన అంశాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పురాణం సతీష్‌కుమార్ః అధ్యక్షా, గతంలో స్వర్గీయ డా. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు గ్రామాలలో పని చేస్తున్న ఆర్‌యంపి, పియంపిలకు ట్రెయినింగ్ ఇచ్చిన తర్వాత ఎగ్జామ్ పెట్టి, గవర్నమెంటు తరపున సర్టిఫికేట్స్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల దృష్ట్యా ఆ ప్రక్రియ ఆగిపోయింది. అప్పుడు కొంతమంది ఆర్‌యంపి, పియంపి లకు ట్రెయినింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ట్రెయినింగ్ పూర్తి చేసిన వాళ్లకి ఎగ్జామ్ పెట్టి, ఎవరైతే ట్రెయినింగ్ చేయలేదో వాళ్లకి ట్రెయినింగ్ ఇప్పించి, వాళ్లందరికీ సర్టిఫికేట్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గ్రామాలలో ఫస్ట్ ఎయిడ్ చేసే డాక్టర్లు వీళ్లు. దయచేసి వీళ్లకి సర్టిఫికేట్స్ ఇచ్చి, అర్హులైన ఆర్‌యంపి, పియంపి లకు ప్రభుత్వపరంగా జీవన భృతిని కల్పించవలసిందిగా కోరుతున్నాను. గ్రామాలలో ఎక్కడైనా ప్రజలకు అనారోగ్యం కలిగితే వెంటనే వీళ్లు ట్రీట్‌మెంటు చేసి తదుపరి ట్రీట్‌మెంటు కోసం పట్టణాలకు పంపే పరిస్థితి ఉంది కాబట్టి వీళ్లకి ట్రెయినింగ్ ఇప్పించి, ఎగ్జామ్ పెట్టి, అర్హులైన వారికి మాత్రమే జీవన భృతి కల్పిస్తే వాళ్ల జీవితాలలో ఆనందం చూసిన వాళ్లం అవుతామని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, పదో తరగతి పరీక్షా పత్రం లీక్ అయినట్లుగా ఈమధ్యన మేము చూశాం. దాని వల్ల పిల్లలు, తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారు. పేపర్ లీక్ అయిన చోట మళ్లీ రీఎగ్జామ్ పెడతారా లేదా అని లక్షలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. టిఆర్‌యస్ గవర్నమెంటు వచ్చినప్పటి నుండి లీకేజీలు ఎక్కువ అయ్యాయి. ఎంసెట్ లీకేజ్, ఓ.యు. ఎగ్జామ్ పేపర్ లీకేజ్, బి.కామ్ పేపర్ లీకేజ్, ఇంటర్మీడియేట్ పరీక్షా పేపర్ లీకేజ్...

ఈవిధంగా లీకేజీలు జరుగుతున్నాయి. ఈ లీకేజీల వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అదృష్టవశాత్తు ఆ సబ్జెక్టు(విద్య)కి సంబంధించిన డెప్యూటీ చీఫ్ మినిస్టర్ సభలోనే ఉన్నారు. ఆయన శాఖకి సంబంధించిన విషయం కాబట్టి నోట్ చేసుకున్నాం అని చెప్పడం కాకుండా, ఎవరు తప్పు చేసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ గవర్నమెంటులో జరగలేదా, ఈ గవర్నమెంటులో జరగలేదా అని అనకండి, లీకులు అయ్యాయి. కానీ ఆ లీకులు ఇంకా కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా పదో తరగతి పరీక్ష పేపర్ లీక్‌పై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, తమరు అనుమతిస్తే సమాధానం చెబుతాను. వారు చెప్పింది రికార్డులోకి వెళ్లింది, ప్రెస్‌కి కూడా వెళుతుంది. మీరు అనుమతిస్తేనే సమాధానం చెబుతాను, ఎందుకంటే అది చాలా ఇంపార్టెంటు ఇష్యూ.

మిస్టర్ ఛైర్మన్: చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి: పదో తరగతి పేపర్ లీక్ అయిందనే వర్డ్ వారు యూజ్ చేశారు. పదో తరగతి పేపర్ లీకు కాలేదు, మాల్ ప్రాక్టీసు మాత్రం జరిగింది. ఎగ్జామినేషన్ ప్రారంభానికి ఒక రోజు ముందు, ఒక గంట ముందు పేపర్ కనుక బయటికి వస్తే తప్పకుండా దాన్ని లీక్‌గా కన్సిడర్ చేసి ఎగ్జామినేషన్ క్యాన్సిల్ చేస్తాం. కానీ ఎగ్జామ్ ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన తర్వాత 10.30 గంటలకో, 11.30 గంటలకో, లేదా 12.00 గంటలకో ఏదో వాట్సప్‌లో మెస్సేజ్ పెట్టి దాని సర్క్యులేట్ చేసే ప్రయత్నం కొంత మంది చేశారు. అది స్కూల్స్‌కి, విద్యార్థులకు చేరలేదు. ఆ సమాచారం రాగానే వెంటనే చాలా థరోగా ఎంక్వైరీ చేసి, సంబంధిత పాఠశాల యాజమాన్యాలను, విద్యాశాఖాధికారులను కూడా పట్టుకోవడం జరిగింది. వాళ్లందరినీ అరెస్టు చేసి క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. పరీక్షా సమయానికి ముందు పేపర్ బయటకి రాలేదు కాబట్టి దాన్ని లీక్‌గా పరిగణించకుండా, మాల్‌ప్రాక్టీసుగా పరిగణిస్తూ, మిగతా పరీక్షలన్నింటినీ as it is గా కంటిన్యూ చేస్తున్నాం. ఆ ఎగ్జామ్‌ని క్యాన్సిల్ చేసే అవసరం లేదు, అవకాశమూ లేదు.

మిస్టర్ ఛైర్మన్: స్పెషల్ మెన్షన్స్ ఓవర్. ఇప్పుడు వాయిదా ప్రతిపాదనలు.

## 2. వాయిదా ప్రతిపాదనలు :

1. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు ఇతరులు... అనేక సంవత్సరాలుగా ప్రజలు తమ సమస్యల గురించి పరిష్కారం కోరేందుకు హైదరాబాదులో ఇందిరాపార్కు దగ్గర ఉన్న ధర్నా చౌక్‌ని వేదికగా చేసుకుంటుండగా, రాష్ట్రప్రభుత్వం నియంతృత్వ ధోరణితో దాన్ని తొలగించిన విషయమై చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

2. శ్రీ యన్. రామచంద్రరావు గారు... రాజ్యాంగ విరుద్ధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న యువతపై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తున్న విషయమై చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

## III. PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2016-2017

MR. CHAIRMAN: The Supplementary Estimates of Expenditure for 2016-2017 are deemed to have been laid on the Table of the House.

టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 12.10p.m. for tea break for 15 minutes)

12.20 మ. (టీ విరామానంతరం సభ తిరిగి 12.38గం.లకు ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## IV. లఘు చర్చ

### బలహీన వర్గాల సంక్షేమం గురించి

మిస్టర్ ఛైర్మన్: బలహీన వర్గాల సంక్షేమంపై లఘు చర్చను ప్రారంభించవలసిందిగా శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఎస్సీ/ఎస్టీ, బి.సి., మైనారిటీ వర్గాల సంక్షేమంపై, ఆయా వర్గాల కొరకు జరుగుతున్నటువంటి, వారికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీలకు రిజర్వేషన్స్ కల్పించాలని పలు దఫాలుగా రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి అంశం. సాంఘీకంగా అనేక తారతమ్యాల ఉన్నటువంటి ఈ సొసైటీలో ఈ వర్గాలను కూడా ముందుకు

తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదట శ్రీ పండిట్ జవహార్ లాల్ నెహ్రూ దగ్గర నుండి అధికారంలో ఉన్నన్ని రోజులు, విపక్షంలో ఉన్నా కూడా సూచనలు ఇస్తూ ఎస్సీ/ఎస్టీ, బి.సి., మైనారిటీలకు సంబంధించి అనేక మైలురాళ్ళు ముందుకు తీసుకురావడం జరిగింది. కానీ, తారతమ్యాలు, వ్యత్యాసం, ఆర్థికంగా వెనుకబాటుతనం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు ఇంకా లోపించి ఉన్నాయి.

12.40 మ. 29వ రాష్ట్రంగా, అనేక ఉద్యమాల నేపథ్యంలో సామాజిక తెలంగాణ రావాలనే సకల జనుల కోరిక మేరకు, ఎంతోమంది త్యాగాల ఫలితంగా యుపిఏ ప్రభుత్వం శ్రీమతి సోనియాగాంధీ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది. 2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రసమితికి 5 సంవత్సరాలు పాలించడం కోసం వారు ఇచ్చినటువంటి మ్యానిఫెస్టోలో, కెసిఆర్ గారి సారధ్యంలో రాష్ట్రప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశమిచ్చింది తెలంగాణ ప్రజలు. వాస్తవానికి గత అనేక బడ్జెట్‌ల గురించి చెబితే, చాలా సమయం పడుతుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు కేటాయింపులు, అవులు జరిగినటువంటి నిధులలో చాలా తేడాలున్నాయి. బిసిల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5070.36 కోట్లు కేటాయించారు. అది చాలా తక్కువ. ఇంకా ఏమేమో కలిపి ఎక్కువ కేటాయించామని చెబుతున్నారు. ఈ వర్గాలకు జరిగే మేలుని మా ఎల్‌ఓపి గారితోపాటు, మేమందరం తప్పనిసరిగా స్వాగతిస్తాము.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొన్ని ఇబ్బందుల వలన మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఇవ్వాళ మాత్రం ఆ వర్గాలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం మైనారిటీలు 14.46 శాతం, ఓసిలు 21.50 శాతం, బిసిలు 51.8 శాతం, ఎస్టీలు 9.91 శాతం, ఎస్సీలు 17.50 శాతం మంది ఉన్నారు. బిసిల సంక్షేమానికి 2016-2017 సంవత్సరంలో రూ.2,538 కోట్లు, 2017-2018 సంవత్సరంలో రూ.5,070 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మైనారిటీల సంక్షేమానికి 2016-17 సంవత్సరంలో రూ.1,204 కోట్లు, 2017-2018 సంవత్సరంలో రూ.1,249 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

అలాగే ఎస్సీ సబ్ ప్లాన్‌ను మార్చి ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని పెట్టారు. గత ప్రభుత్వాలు అనే విషయం కాకుండా, ప్రతి ఒక్క రూపాయి కూడా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చెందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రెండు సంవత్సరాలు కృషి చేసి తీసుకొచ్చిన చట్టం ఎస్సీ సబ్‌ప్లాన్. కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్, నాన్ ప్లానింగ్ తీసేసిన నేపథ్యంలో సబ్‌ప్లాన్ తీసేసి ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో వస్తోంది. ఎస్సీ సబ్‌ప్లాన్‌కి రూ.14,375 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి రూ.8,165 కోట్లు ప్రవేశ పెట్టారు.

2016-2017 సంవత్సరంలో ఎస్సీ సబ్‌ప్లాన్‌కి రూ.10,483 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి రూ.6,171 కోట్లు ప్రవేశ పెట్టారు. నేను గౌరవ ఉప ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే, ఇవ్వాళ తీసుకొచ్చే యాక్టుల ప్రకారం, ప్లాన్ ప్రకారం క్యారీ ఫార్వర్డ్ పెట్టామని అంటున్నారు. దాంట్లో కూడా ఈ మూడు సంవత్సరాలలో సబ్‌ప్లాన్ ఇంప్లిమెంట్ చేయకుండా, నోడల్ ఏజెన్సీని పెట్టకుండా, గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేయకుండా, రెండుసార్లు పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పెట్టినప్పటికీ, ప్రభుత్వం దానిమీద శ్రద్ధ చూపకుండా, జవాబుదారీతనం లేకుండా ఉన్నది.

బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమాలకు సరిగ్గా ఖర్చు పెట్టలేదు. అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాను తీసుకున్నట్లయితే, ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పోరేషన్‌లో వచ్చిన దరఖాస్తులకు, శాంక్షన్ అయిన యూనిట్లకు, గ్రౌండ్ అయిన యూనిట్లకు చాలా వ్యత్యాసాలున్నాయి. ఇది చాలా అన్యాయం. ముఖ్యంగా డిస్ట్రిక్ ట్రైబల్స్‌కి సంబంధించిన దాంట్లో 2016-2017 సంవత్సరంలో 17,152 మందిని సెలెక్ట్ చేస్తే, రూ.228 కోట్లు రిక్వైర్డ్ అమౌంట్‌అని ఉంది. కానీ విడుదల చేసింది మాత్రం రూ.53 కోట్లు. ఇటువంటి పరిస్థితి ఎస్సీ కార్పోరేషన్‌లో కూడా ఉంది.

తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, ఈ కార్పోరేషన్ల ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ సబ్సిడీ ఇచ్చి, బ్యాంకులకు లింకేజి చేసి, సబ్సిడీ అమౌంట్ బ్యాంకులో కట్టే దాంట్లో చాలా లొసుగులు, ల్యాప్సెస్, పెండింగ్ అప్లికేషన్స్ చాలా ఉన్నాయి. దీనికి కారణం మేనేజ్‌మెంట్ లోపమా, మానిటరింగ్ లోపమా, దీనిమీద అజమాయిషీ లేదా? వారు పెట్టిన బడ్జెట్ ఎంత? వచ్చిన దరఖాస్తులు ఎన్ని ? శాంక్షన్ అయింది ఎంత? గ్రౌండ్ అయింది ఎంత? చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఏదో రాజకీయ పరంగా, ఇంకో పరంగా కాదు అధ్యక్షా. అంతకు ముందు ప్రభుత్వమైనా, ఈ ప్రభుత్వమైనా ఆ వర్గాలకు మేలు చేయవలసిన అవసరమున్నది.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

అలాగే రాజీవ్ అభ్యుదయ యోజన పథకంలో కూడా వచ్చిన అప్లికేషన్స్‌కి, గ్రౌండ్ అయిన దానికి చాలా తేడాలున్నాయి. ఈ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద ఇచ్చే మొత్తాన్ని రూ.75,000 లకు పెంచింది. అందుకు మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. కాని అంతకు ముందు ఈ పథకానికి రూ.51,000 లు ఉన్నప్పుడు

కేవలం 35 శాతం మాత్రమే ఇంప్లిమెంట్ అయింది, ఇంకా 65 శాతం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారు ఒక మంచి కాన్సెప్ట్‌తో పేద ఆడ పిల్లలకు మంచిగా కళ్యాణం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. సంతోషం. గత ప్రభుత్వాలు కూడా బంగారు తల్లి, అమ్మ ఒడి లాంటి పథకాలను కూడా తీసుకొచ్చింది. ఈ ప్రభుత్వం అనేక పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది.

అంతకు ముందు జరిగిన గవర్నర్ గారి ప్రసంగంలో ఇంతవరకు కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద 1,74,000 మంది పెళ్లి కూతుర్లు benefited under the scheme అని వారు చెప్పారు. అలాగే షాదీ ముబారక్‌లో జరుగుతున్న అవకతవకల గురించి ఆరోజు ఇదే సభలో గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. కాబట్టి అట్లాంటివి జరగకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం జరిగింది. తప్పకుండా మంచి జరుగుతున్నప్పుడు మేము సపోర్ట్ చేస్తాం. ఇటీవల రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం బిసి కమీషన్ ఇష్యూలో అటానమస్‌గా చేసిన నేపథ్యం ఉన్నది. అందులో క్రీమీలేయర్ ఇష్యూ ఒకటి ఉంది. దానిని ఇంప్లిమెంట్ చేసినట్లయితే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుంది.

ఎక్కడయితే కబ్జాలు, స్కామ్‌లు, ఇల్లీగల్ ఆక్యుపెన్సీ జరుగుతున్నాయో, వాటిని ప్రభుత్వం అదుపులో పెట్టాలి. ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం మొదటి సెషన్‌లో వక్ఫ్ ప్రాపర్టీలను ఎట్టి పరిస్థితుల్లో అయినా రికవరీ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంత రికవరీ చేశారు? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎంత ఆదాయం వచ్చింది? చెప్పవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే యుటిలైజేషన్ ఫండ్స్ ఇష్యూలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు కొన్ని యుసిలు ఇవ్వకుండా ఆగిపోయినటువంటి సబ్జెక్ట్ ఉంది. రాబోయే రోజుల్లో సంక్షేమ రంగానికి ప్రభుత్వం తీసుకోబోయే కార్యక్రమాలకు మా సలహాలు, సూచనలు తీసుకున్నట్లయితే బాగుంటుంది.

సంక్షేమం రంగంలో ఇటీవల సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రాలకు ఆహార భద్రత ఇష్యూలో ఒక గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఆనాడు సోనియాగాంధీ నాయకత్వంలో 'ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్' ను యుపిఏ ప్రభుత్వం తీసుకు రావడం జరిగింది. సెక్షన్-16 ప్రకారం రాష్ట్ర ఆహార కమీషన్‌ను ఏర్పాటు చేయాలి. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయలేదు. అలాగే సెక్షన్-28 ప్రకారం మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలి. తెలంగాణ రాష్ట్రం ఈ పథకం పిల్లలకు సక్రమంగా అందుతుందో, లేదో చూసేవిధంగా గైడ్‌లైన్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఉపాధి హామీ చట్టంలో కూడా గైడ్‌లైన్స్ ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం పార్లమెంట్ సూచించిన చట్టాలను గౌరవించని నేపథ్యం ఉన్నది. చాలా దురదృష్టకరం. పిల్లలు పాఠశాలలకు సరిగా రావడం లేదని, ఉచిత విద్యను అందించాలనే ఉద్దేశంతో 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' ను తీసుకురావడం జరిగింది. లొసుగులు ఏమన్నా ఉంటే, వారు అమెండ్‌మెంట్ ద్వారా చెప్పవచ్చు, రాష్ట్రాలన్నీ మానిటరింగ్ చేయొచ్చు.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదని గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ప్రజలకు తప్పుడు సమాచారం పోతుందనే ఉద్దేశంతో I want to straight the records. తెలంగాణ ప్రభుత్వం 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' ను ఇంప్లిమెంట్ చేస్తున్నది. అందులో ఒక ప్రొవిజన్ ఏముందంటే, బలహీన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఎవరైతే ప్రయివేటు పాఠశాలల్లో చదువుతారో, వారికి 25 శాతం వరకు ఫైనాన్షియల్ సపోర్ట్ ఇవ్వాలని, ఒక ప్రొవిజన్ ఉన్నది. ఆ ప్రొవిజన్‌ను అమలు చేయడం లేదు. ఒకవేళ ఆ ప్రొవిజన్‌న్ని అమలు చేసినట్లయితే, మనం ఏర్పాటు చేసుకున్న పాఠశాలలు కావచ్చు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావచ్చు, అపాయింట్‌మెంట్ చేసుకున్న టీచర్లు కావచ్చు, వీరందరికి కూడా ఉపయోగం లేకుండా ఉంటుందనే భావనతో కేంద్రప్రభుత్వానికి మెజారిటీ రాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రొవిజన్‌న్ని మేము ఇంప్లిమెంట్ చేయలేమని చెప్పారు.

ఈ ప్రొవిజన్‌ని మాత్రం అమలు చేయలేము. ఎందుకంటే, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, టీచర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం, మా పాఠశాలలను పటిష్టంగా తయారుచేస్తాం. ఒకవేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లయితే మా పాఠశాలలు మూత పడే ప్రమాదం ఉంటుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా లేఖలు రాయడం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడా ఈ విషయంలో పునరాలోచనలో ఉంది. రెవ్యూ చేయాలనే ఆలోచనలో ఉంది. కాబట్టి 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' తెలంగాణలో అమలుకావడం లేదనే మాట వాస్తవం కాదు. అమలు చేస్తున్నాం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం చెప్పేనవన్నీ అమలు చేస్తున్నట్లుగా కనబడుతోంది తప్పితే, పూర్తిగా letter and spiritలో అమలు కావడం లేదనేదే నాకు ఉన్నటువంటి అవగాహన. పూర్తిగా అమలు కావాలనేదే మా ఉద్దేశం. బి.సి., మైనారిటీల సంక్షేమానికి, వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించినప్పటికీ వాటిని ఖర్చు పెట్టడంలో చాలా తేడా ఉంది. దానిని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు గమనించాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

వెనుకబడిన వర్గాలకి ఆర్థికంగా చేయూతనివ్వాలనే ఆలోచనతో ఆనాడు డా.రాజశేఖర్ రెడ్డి గారి సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. వాటి బకాయిలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని ప్రభుత్వం అంటుంది. కానీ, బడ్జెట్‌లో కేటాయించిన రూ.1900కోట్లు సరిపోదని తెలియజేస్తూ, పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా చెల్లించాలని కోరుతున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల రెసిడెన్షియల్ హాస్టల్స్ విషయానికి వస్తే, ఈ మధ్య కాలంలో రెండు, మూడు జిల్లాల్లో ఉన్నటువంటి వారి హాస్టల్స్‌ని పర్యటించడం జరిగింది. అక్కడ కనీసం బాత్‌రూం సౌకర్యాలు లేవు, మంచినీటి సదుపాయం సరిగ్గా లేదు, వారికి ఇచ్చేటువంటి మెనూ సరిగ్గా పాటించడం లేదు. కల్లూరు బి.సి. హాస్టల్‌లో ఆరుబయట స్నానాలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అక్కడక్కడా వార్డెన్స్ కూడా సరిగ్గా రావడం లేదు. కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలనే డిమాండు ఉంది. హాస్టల్స్‌లో సన్నబియ్యం ఇస్తున్నటువంటిది మంచి కార్యక్రమం. కానీ, కొన్ని హాస్టల్స్‌లో తక్కువ విద్యార్థులు వస్తున్నప్పటికీ ఎక్కువ విద్యార్థులు వస్తున్నారని చూపిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. కొంత మానిటరింగ్ మెకానిజంలో లోపం ఉంది. అలాగే నాకున్న సమాచారం ప్రకారం వంద నుండి రెండు వందల హాస్టల్స్ మూసివేసే పరిస్థితి ఉంది. హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులకు వైద్యం సరిగ్గా అందించడం లేదు.

మొత్తం 13లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకి అందించే ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు దాదాపు రూ.2,345.27కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటినీ ఆలోచిస్తే ప్రభుత్వం చెప్పేదానికి, పబ్లిసిటీ జరిగేదానికి, అమలు చేస్తున్న విధానాలకి చాలా తేడా ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**1.00 మ.** అధ్యక్షా, ఎస్సీలకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పారు. అందుకు ప్రభుత్వం ఎంత భూమిని సేకరించింది, ఎంత మంది లబ్ధి పొందారు, మీరు టార్గెట్ పెట్టుకున్నది ఎంత, రీచ్ అయ్యింది ఎంత, వీటికి సంబంధించి ఇంకా ఎన్ని అప్లికేషన్లు ఉన్నాయి మొదలగు వివరాలను తెలపాలని కోరుతున్నాను. వీటిని మీరు సరిగ్గా అమలు చేయకపోతే వచ్చేసారి మేము చేయవలసి వస్తోందేమో ఆలోచించుకోండి. మధ్యాహ్న భోజన పథకంలో నిధులు సరిపోక సిబ్బందిని అక్కడ, ఇక్కడ తెచ్చి పెట్టి సరిచేస్తున్నారు. హాస్టల్స్‌లో రోజూ వారి మెనూ ఏమిటి అంటే చెప్పుకునే పరిస్థితులు లేవు. గత ఐదు నెలల నుండి వార్డెన్‌లకు, విద్యార్థులకు మెస్‌ఛార్జీలను విడుదల చేయడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారులు, కూర్మ యాదవులు మొదలగు వర్గాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారు. చాలా సంతోషం. కానీ చేయవలసినది ఇంకా ఉందని తెలియజేస్తున్నాను. వారి కోసం ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారు? ఎక్కడ నుండి నిధులను తెస్తున్నారు? బీసీ వర్గాల వారికి చేయవలసినది చాలా ఉంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు బాగున్నాయి కానీ వాటిని సిన్సియర్‌గా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను.

మిలీనియం గోల్స్‌ను పెట్టుకొని యునైటెడ్ నేషన్స్ గైడ్ లైన్స్, సార్క్ సోషల్‌చార్ట్ గైడ్‌లైన్స్‌ను అనుగుణంగా తీసుకొని 20 పాయింట్ ప్రోగ్రామ్‌ని రివైజ్‌చేసి టిపిపి 2006 ప్రోగ్రామ్, NULM (National Urban Lively Mission) లాంటి కార్యక్రమాలను గతంలో చేయడం జరిగింది. స్వర్ణ జయంతి, షహరీ రోజ్‌గార్ యోజన, ఫిజికల్ టార్గెట్స్ ఎన్ని, అచీవ్‌మెంట్స్ ఎన్ని, అర్బన్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్ క్రింద ఈ వర్గాలను ఏ రకంగా సెలెక్ట్ చేశారు? అదే విధంగా గృహ నిర్మాణ రంగంలో చాలా అవకతవకలు ఉన్నాయి. 2015—16లో టార్గెట్స్ చాలా తక్కువగా రీచ్ అయ్యాయి. కొన్ని పథకాలలో 30 శాతం మాత్రమే రీచ్ అయ్యారు. Ministry of Housing and Urban Poverty alleviation programme క్రింద వారు ఇచ్చిన టేబుల్ ప్రకారం చదువుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో టార్గెట్‌కి, వాస్తవానికి చాలా తేడా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ వర్గాలకు చేస్తున్న సహాయం యుపిఏ గానీ ఇప్పుడు ఉన్న ఎన్‌డిఏ గానీ ముఖ్యంగా యుటిలైజేషన్ సర్టిఫికెట్స్‌లో ల్యాప్సెస్ వల్ల, మార్జిన్ మనీ ఇవ్వడం వల్లనో అనేక కారణాల వల్ల కేంద్ర నిధులు తెలంగాణ రాష్ట్రానికి రాకుండా ఆగిపోయాయి. బీసీ వర్గాల వారికి రుణాలను ఉమ్మడి జిల్లాలో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే 6,371 మందికిగాను 990 మందికి మాత్రమే ఇచ్చారు. గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ఛాలెంజ్‌గా టాయిలెట్ల విషయంలో తనది బాధ్యతగా చెప్పారు. అది చాలా సంతోషం. చాలా పాఠశాలల్లో టాయిలెట్లు, నీటి సౌకర్యం, వాష్‌రూమ్‌లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యంగా నేను చెప్పేదేమిటంటే నిధులు కేటాయించడంతోనే వారి పని అయిపోదని, ప్రచారం జరిగితే సరిపోదని, వాస్తవానికి దగ్గరగా పథకాలను అమలు జరిగేలా చూడాలని కోరుతున్నాను. బీసీ వర్గాల వారికి భూమి, ఇండ్లు లేక బాధపడుతుంటే ప్రభుత్వం జీ.ఓ.ఎం.ఎస్.నెం. 58, 59ని తీసుకొచ్చి వారికి భూములను కేటాయించింది. కానీ జీ.ఓ.ఎం.ఎస్.నెం. 58, 59లో లబ్ధిదారులు

ఎవరంటే మా ఖమ్మం ఎంఎల్ఏ, ఎంపి. వీరు దాదాపు రూ.20కోట్ల భూములను రూ.2 కోట్లకు రెగ్యులరైజ్ చేసుకున్నారు. ఇదెక్కడి అన్యాయం. మేము గతంలో చెప్పాము, ఇప్పుడు కూడా చెపుతున్నాము. రెవ్యూ చేసి ఆ స్థలాలను డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు వినియోగించుకోండి. కలెక్టర్ క్యాంప్ ఆఫీసులను మెడికల్ కాలేజీ వారు ఆక్రమించుకుంటే రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఏ ఉద్దేశంతో జీ.ఓ.ఎం.ఎస్.నెం. 58, 59ని తీసుకొచ్చారో ఆ ఉద్దేశంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చేయవలసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాలలో మెస్ ఛార్జీలు అందక, కనీస సౌకర్యాలు లేక చాలా మంది విద్యార్థులు బాధలుపడుతున్న విషయాన్ని గమనించండి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలంగాణ తీసుకొచ్చిన గడ్డ. అక్కడ కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు బాధపడుతున్నారు. శ్రీ కడియం శ్రీహరి గారిని వారి సొంత టీమ్‌తో కాకతీయ, ఉస్మానియా విశ్వ విద్యాలయాలకు వెళ్లి నిద్ర చేసి రమ్మనండి. అక్కడి విషయాలన్నీ తెలుస్తాయి. సత్తుపల్లికి వెళ్లి హాస్టల్స్ విషయాలను పరిశీలించమనండి, సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ జరుగుతున్నాయి అధ్యక్షా, మాటలు చెప్పడం, వేదికల మీద ఉపన్యాసాలు ఇవ్వడం కాదని, బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవాలకు చాలా తేడా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మేము ఫోటోల కొరకు, ప్రచారం కొరకు హాస్టల్స్‌లో పడుకోము. హాస్టల్స్‌లో ఉండే విద్యార్థుల స్థితిగతులు, ఆర్థిక, సామాజిక పరిస్థితుల గురించి ఎవరో చెబితే తెలుసుకోము. ఎందుకంటే నేను సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండి చదువుకొని ఈ స్థితికి రావడం జరిగింది. ప్రభుత్వంలో పరిస్థితులను బట్టి ఎవరు ఎంత వరకు చేయగలుగుతారో అంత వరకే చేయగలుగుతాము. అయినా ఈనాడు తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల షెడ్యూల్డ్ కులాల, తెగల సమగ్ర అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. దానిని మెచ్చుకోమనండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : నేను కూడా హాస్టల్‌లో ఉండి వచ్చిన వాడినే. మంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు మాట్లాడుతూ, మాకు అనుభవం ఉంది, మీరేమి చెప్పొద్దంటే, నేను చెప్పగలిగింది ఏమీ లేదు. మా దృష్టికి వచ్చిన అంశాలను తెలియజేస్తున్నాము. వెనుకబడిన వర్గాల వారికి జరగవలసినంత మేలు జరగడం లేదని గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని ఎస్టీల కోసం ప్రారంభిస్తే ఆ పథకాన్ని పూర్తిగా రద్దుచేశారు. ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని ఒక కమ్యూనిటీ కోసం ఖమ్మం, ట్రైబల్‌వారి కోసం బోరు బావులు వేసి వాటిని వారి కోసం రూపొందిస్తే పూర్తిగా రద్దు చేశారు. గిరిజనుల కోసం అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొస్తే పోడు భూముల పేరుతో వారి సంస్కృతి మీద దెబ్బకొడుతున్నారు. గిరిజనుల సంస్కృతి మీద, వారి ఉపాధి మీద దాడి చేస్తున్నారు. గిరిజనుల తండాలను పంచాయితీల క్రిందకు తీసుకురాలేదు. పరిష్కారం కాని అనేక సమస్యలు ఉన్నాయి కాబట్టి వాటి మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. వారు చెప్పేది బారెడు, చేసేది అంగుళం. బలహీన వర్గాల వారికి రుణాలు అందడం లేదు. చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదు. బలహీన వర్గాల వారికి రుణాలు ఇవ్వడం లేదు. 2016–17వ సంవత్సరంలో పెట్టిన బడ్జెట్ ఎంత? ఖర్చుపెట్టింది ఎంత? సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారిని చెప్పమనండి, వైట్ పేపర్ రిలీజ్ చేయమనండి.. వారి సంగతేంటో ప్రజలకు తెలుస్తుంది. ఈ వర్గాల వారికి మేలు చేయమని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు : (నామినేటెడ్) అధ్యక్షా, బలహీన వర్గాల సంక్షేమంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు గౌరవ డాక్టరేటు తీసుకొని సన్మానం పొంది సభకు రావడం జరిగింది. వారు ఈ రోజు నుండి పెద్దల సభలో సత్యం మాట్లాడతారని, వాస్తవాలు చెబుతారని అనుకున్నాము. వారు మాట్లాడిన మాటల గురించి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎందుకంటే గతాన్ని, ప్రస్తుతాన్ని బేరీజు వేసుకొని మాట్లాడాలి. గతంలో జరగని పనులు ఇప్పుడు జరుగుతున్నందుకు సంతోషించాలి. మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రిగారిని అభినందించాలి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, సభ్యులు శ్రీ డి. రాజేశ్వర్ రెడ్డిగారు గతం గురించి మాట్లాడుతున్నారు. వారు గతంలో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైనారు, ఇప్పుడు కూడా గవర్నర్ కోటాలో కొనసాగుతున్నారు. గతం గురించి చెప్పేటప్పుడు వారూ బాధ్యులవుతారు. గతం అని చెప్పకుండా కొత్త విషయాలను వివరించాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, ఎల్ఓపిగారు సత్యం, వాస్తవం మాట్లాడారు. అందుకు నాకు సంతోషం. వారు మాట్లాడేటప్పుడు ఎస్సీల విషయంలో రాజకీయం చేయకూడదు. రాజకీయం చేయాలంటే వేరే పద్ధతిలో చేయమనండి. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గురించి మాట్లాడుతున్నప్పుడు ఇంత వరకు చెప్పని విషయాలు మరియు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందో చెప్పమనండి. నేను ఆ పార్టీ నుండి ఈ పార్టీకి ఎందుకు వచ్చానో

గౌరవ ఎల్‌ఓపి గారికి తెలుసు. గత కాంగ్రెస్ పార్టీ కాలంలో వారు కేవలం మాటలు చెప్పేవారు, తెలంగాణ ముఖ్యమంత్రిగారు చేసి చూపిస్తున్నారు. అందుకే ఆ పార్టీ నుండి ఇక్కడికి రావడం జరిగింది. "మాకు ఒక పెద్దన్న లాగా ఉండి, మా కుటుంబాలను ఆదుకుంటూ మమ్మల్ని ముందుకు తీసుకువెళుతున్నారని" గ్రామాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు అంటున్నారు. ఆ మాటలను సభ్యులు గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

గతంలో పేదకుటుంబాల ఆడపిల్లలకు పెండ్లి చేయాలంటే ఏ పటేలో, ఏ దొరో డబ్బులు ఇస్తాడని చెప్పులు అరిగేలా వారి తల్లిదండ్రులు అప్పుల కోసం తిరిగేవారు. కానీ ఈనాడు ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ల ఆడపిల్లల పెళ్లి కొరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెండ్లి కాని ఆడపడుచులకు పెండ్లి కానుకగా కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. పెరుగుతున్న ధరలను చూసి వెనుకబడిన వర్గాల వారు రూ.51,000లు సరిపోవడం లేదంటే దానిని రూ.75,116లకు పెంచడం జరిగింది. గత ప్రభుత్వాల కాలంలో జలప్రభ పథకం ద్వారా ఎస్సీ రైతులకు చెట్లు, పుట్టలు, గుట్టల ప్రాంతాలలో దేనికి పనికి రాని భూములను ఇవ్వడం జరిగింది. దీని ద్వారా ప్రభుత్వ నిధులన్నీ దుర్వినియోగం అయ్యాయి. కానీ ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు ఎస్సీలకు మంచి వ్యవసాయ యోగ్యమైన, నీటి పారుదల ఉన్న భూమి, సుమారు ఏడు లక్షల రూపాయలు విలువ చేసే మూడు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఆ భూమి తీసుకున్న ఎస్సీల రైతులు వ్యవసాయం చేసుకుంటూ కాలుమీద కాలువేసుకొని ఆనందంగా జీవిస్తున్నారు. ఒకప్పుడు ఎస్సీలు సమాజానికి దూరంగా ఉండేవారు, కానీ నేడు వారు పటేలుతో, ఉన్నత వర్గాలవారితో కలిసిపోయి బావ, అన్న అనేటువంటి వరుసలు కలుపుకొని తలెత్తుకొని సమాజంలో తిరగగలుగుతున్నారంటే దానికి కారణం మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారని తెలియజేస్తున్నాను. ఎన్ని నిధులను ఖర్చు పెట్టింది మొదలగు వివరాలను ముఖ్యమంత్రిగారు వివరించడం జరిగింది. ఎస్సీలకు మూడు ఎకరాల భూమితోపాటు ఇంకా ఇవ్వడానికి ప్రపోజల్ పెట్టడం చాలా సంతోషాన్ని కలిగిస్తుంది.

1.20 మ. పరిశ్రమల స్థాపన విషయంలో ఈ ప్రభుత్వం ఎస్సీలకు ఎంతో చేయూతను అందిస్తున్నది. వ్యాపారం చేయాలి, పరిశ్రమలు స్థాపించాలనుకునే దళితులకు ఈ ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం కల్పిస్తున్నది. వారికి ముప్పై శాతం సబ్సిడీ, అదే మహిళా పారిశ్రామికవేత్తలకైతే నలభై శాతం సబ్సిడీ అందచేస్తున్నది ఈ ప్రభుత్వం. ఎస్సీ కార్పొరేషన్ నుండి ఈ రోజు ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానం వలన సులభంగా లోన్‌లు దొరుకుతున్నాయి. గతంలో పరిస్థితి ఏ విధంగా ఉందో మా ఎల్‌ఓపిగారికి తెలుసు. వారు ఎంతో మంది బ్యాంకు మేనేజర్లకు ఫోన్ చేసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు లోన్లు ఇవ్వమని కోరడం జరిగింది. ఆ రోజు సబ్సిడీ ఇరవై శాతం మాత్రమే. లబ్ధిదారులు బ్యాంకుకి వెళితే ఎన్నో కండిషన్లు పెట్టేవారు. గ్యారంటీ అడిగేవారు. ఆ రోజుల్లో బ్యాంకు మేనేజర్ దగ్గరకు వెళ్లాలంటే ఆ గ్రామంలో పలుకుబడి కలిగిన పెద్ద పటేల్ అయి ఉండాలి. లేదా బ్యాంకులో బాగా డిపాజిట్లున్న అకౌంట్‌హోల్డర్ అన్నా అయి,ఉండాలి. వాళ్లు సంతకం పెడితేనే, గ్యారంటీ ఇస్తేగాని లోన్‌మంజూరు అయ్యేది. ఇటు ఎస్సీ కార్పొరేషన్, అటు బ్యాంకుల చుట్టూ తిరిగేలోపల మార్చి టు మార్చి బడ్జెట్‌కాస్తా ల్యాప్స్ అయ్యేది. అసలు లోన్లు దొరికేవే కావు. గతంలో ఎస్సీలు ఈ విధంగా చాలా ఇబ్బందులు పడ్డారు.

ఆ కష్టాలను దృష్టిలో పెట్టుకుని, మన ముఖ్యమంత్రిగారు ఎస్సీలు బాగుపడాలి, వారు అభివృద్ధిలో ముందుండాలి అని ఆలోచన చేసి, వ్యాపారం చేసుకోవాలనే కోరిక ఉన్నవారికి 80 శాతం సబ్సిడీపైన రుణాలు కల్పిస్తున్నారు. ఇది ఎవరన్నా ఊహించారా? భారతదేశంలో ఎక్కడైనా జరిగిందా? ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి ఇక్కడ జరుగుతుందని నేను మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా ఎస్సీలలో మొత్తం 61 ఉప కులాలు ఉన్నాయి. వారందరినీ ఏకం చేసి, ఒక తాటిమీదకు తీసుకురావాలని ముఖ్యమంత్రిగారు సంకల్పించారు. ఈ ఉపకులాలలో నాలుగైదు కులాల వాళ్లు మాత్రమే ముందుంటే, చాలా మంది వెనుకబడి ఉన్నారని వారి గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, వారిని కూడా బాగుచెయ్యాలని, ముందుకు తీసుకురావాలని వారికి కూడా స్పెషల్ గ్రాంట్లు ఇచ్చి, అభివృద్ధిలోకి తీసుకురావాలని తలపెట్టడం జరిగింది.

ఇక చదువు గురించి చెప్పుకోవాలంటే ఇంతకుముందు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడారు. వారిని నేను మొదటిసారిగా ఉస్మానియా హాస్టల్‌లో కలిసాను. అప్పటికీ, ఇప్పటికీ హాస్టల్ జీవితం ఎలా ఉండేదో ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. మనలో చాలా మంది హాస్టళ్లలో ఉండి, చదువుకున్న వాళ్లమే. మనం కేవలం వాస్తవాలు మాట్లాడుకోవలసి ఉంది. ఆ రోజు పరిస్థితి ఏమిటి, ఈ రోజు పరిస్థితి ఎలా ఉంది అని తెలుసుకోవడానికి మనం ఒకసారి అక్కడికి వెళితే, అంతా అర్థమవుతుంది. సన్నబియ్యం హాస్టళ్లలో దొరకడం ఎప్పుడన్నా మనం విన్నామా? కలలో కూడా ఊహించామా? కాబట్టి చేసిన మంచిని అభినందించండి. ఇంకా మంచి పనులు చేయమని ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలి. అంతేగాని

ప్రభుత్వం ఏమీ చేయడం లేదు, బాగా లేదు అని విమర్శించడం కరెక్టు కాదు. నాలుగు మంచి మాటలు చెబితే ఆయన కూడా సంతోషపడతాడు.

ఈ సభలో మనమంతా ఒకటే. అటు, ఇటు రెండు వైపులా కూర్చున్న సభ్యులంతా సమానమే. కాని మీకు తెలుసు. గతంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రూ.10 లక్షల సహాయం ప్రభుత్వం నుండి అందేది. కాని ఈ రోజు పిల్లలకు రూ.20 లక్షల సహాయం అందుతున్నది. ఈ విధంగా చాలీచాలని డబ్బులు ఇస్తే, విద్యార్థులు పరాయి దేశంలో ఎన్ని ఇబ్బందులు పడ్డారు? పార్ట్‌టైం పనులు చేసుకుంటూ, అవసరాలు తీరక, తినీ, తినక చాలా కష్టాలు పడ్డారు. మన ముఖ్యమంత్రిగారు అధికారం చేపడుతూనే ఈ విషయం పైన దృష్టిసారించారు. సంవత్సరం లోపల దాన్ని రూ.20 లక్షలు చేసారు. చేసిన మేలుని మనం చెప్పుకోవాలి. సంతోషం ప్రకటించవలసిన అవసరం కూడా ఉంది.

అలాగే ఎస్సీలకు స్టడీ సర్కిల్స్ కేవలం హైదరాబాద్‌లో ఒక్కటి మాత్రమే ఉండేది. కాని మన ప్రభుత్వం పిల్లలు కాంపిటేటివ్ పరీక్ష లకు బాగా ప్రిపేర్ కావాలనే ఉద్దేశ్యంతో, పాత జిల్లాల మాదిరిగా ప్రతి జిల్లాకొక స్టడీ సర్కిల్ చొప్పున మొత్తం 10 స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయబోతున్నది. దాని వలన విద్యార్థులు టీచర్ పోస్టులకి, గ్రూప్–2 పరీక్షలకు బాగా శిక్షణ పొంది, ఉద్యోగాలు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రిగారు చేసిన ఆలోచన ఫలితమే ఈ స్టడీ సర్కిల్స్. ఇంత కుముందు స్నేహితులతో కలిసి, గదులు అద్దెకు తీసుకుని, లేదా ఏ హాస్టళ్లలోనో ఉండి, అనేక ఇబ్బందులు పడుతూ పిల్లలు పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవాళ్లు. కాని మన ముఖ్యమంత్రిగారు పిల్లలకు భరోసా కల్పించారు. వాళ్ల ఊళ్లకు దగ్గరలోనే, ఇంటి దగ్గరనే ఉండి, పరీక్షలకు తయారయ్యే విధంగా, ఈ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు కాంపిటీటివ్ పరీక్షల్లో పోటీపడి, పరీక్షలు రాసి, ఉద్యోగాలు పొందు తారని నేను ఆశిస్తున్నాను. ఎంత గొప్ప విషయం. ఈ ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుందనడంలో ఎటువంటి అనుమానం లేదు.

అధ్యక్షా, ఎస్సీల విషయంలో ఎంత మాట్లాడినా తక్కువే. నాకు ఇంకో అరగంట టైమిస్తే బాగుంటుంది. మొన్ననే మన ఉపముఖ్య మంత్రిగారు చైనా పర్యటనకు వెళ్లివచ్చారు. అంబేద్కర్ విగ్రహం నెల కొల్పడానికి మన ప్రభుత్వం నిర్ణయించడమే కాదు, అది గొప్ప స్థాయిలో ఉండాలని, ఒక మోడల్‌గా ఉండాలని అనుకోవడం జరిగింది. అందరూ అంబేద్కర్ పేరు చెప్పుకుని ఓట్లు సంపాదిస్తారు, కాని మన ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు 125 అడుగుల ఎత్తున్న అంబే ద్కర్ విగ్రహం తయారుచేయించాలని తలపెట్టారు. అంబేద్కర్‌గారి జన్మస్థలం మహారాష్ట్ర. కాని అక్కడి కంటే ఎంతో పెద్దదైన విగ్రహం మన రాష్ట్రంలో ఉండాలని మన ముఖ్యమంత్రిగారు భావించారు. వారిని ఎంతో గౌరవిస్తూ, వారికి సమున్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం చాలా సంతోషకరం. నగరం నడిబొడ్డులో ఈ విగ్రహం ఏర్పాటు చేయబోవడం చాలా అభినందనీయమైన విషయంగా నేను భావిస్తున్నాను.

ఎస్సీలకు భూమి విషయంలోగాని, ఎడ్యుకేషన్ గాని, ఉద్యో గాల కల్పనగాని, లేదా హాస్టళ్లలో ఉండి, చదువుకునే పిల్లలకు పాలు, గుడ్లు, ఆకుకూరలు, మాంసం, వంటి ఆహారం అందజేస్తూ, వారిని మంచి శక్తిమంతులుగా, బలంగా ఉండే విధంగా తయారుచేస్తున్న మన ముఖ్యమంత్రిగారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎస్సీలు ఏదడిగినా వారు కాదనే ప్రసక్తే లేదు. ఇంతకుముందు ఈ రెసిడెన్షి యల్ స్కూళ్లను ఎప్పుడన్నా చూసామా? నేనైతే హాస్టల్లో ఉండి, చదు వుకున్నాను. రోజుకి 5 కి.మీ. నడిచేవాళ్లము. స్కూల్ నుండి హాస్టల్‌కి నడవడానికే టైం అయ్యేది. ఈ రకమైన పద్ధతి బాగోలేదని ఈ రోజు పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడానికి సంకల్పిస్తున్నారు.

అలాగే ఆడపిల్లల పెళ్ళిళ్ల విషయంలోగాని, విద్యుత్ విషయంలో గాని, పరిశ్రమల విషయంలోగాని, ఎస్సీలను ఆదుకున్న ముఖ్యమంత్రి ఎవరని అంటే కెసిఆర్‌గారు అని చెప్పాలి. ఎస్సీ కులానికే పెద్ద దిక్కు ఎవరని అంటే మా ముఖ్యమంత్రి కెసిఆర్‌గారని చెబుతాం.

అదే విధంగా క్రైస్తవుల విషయంలో కూడా వారు గొప్ప, గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నారు. క్రిస్మస్‌ను అఫీషియల్ ఫెస్టివల్‌గా జరపడం భారతదేశంలోనే గొప్ప విషయం అని మనవి చేసుకుంటు న్నాను. క్రైస్తవులు అంటే కేరళ అనో, లేక ఉత్తర భారతదేశంలో మరె క్కడో చెప్పేవారు. కాని సౌత్ ఇండియాలో క్రిస్మస్ ను వారు చాలా గర్వించే స్థాయిలో నిర్వహించడం మరెక్కడా జరగలేదు. ఈరాష్ట్రంలో ప్రతి క్రిస్టియన్ సంతోషించే పరిస్థితి, ఆనందించే పరిస్థితి ఇక్కడ ఏర్పాటు చేసారు. ఒక ఉదాహరణ చెప్పుకోవాలంటే క్రిస్మస్ కొరకు డిసెంబర్ 25 నాడు మాత్రమే కాకుండా, మరుసటి రోజు అంటే 26వ తారీఖుని సెలవుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇలా ఎందుకు చేసారంటే పండుగ కొరకు హైదరాబాద్ నుండి వాళ్ల గ్రామానికి వెళతారు. ఆ రోజు తల్లిదండ్రులతో కలిసి పండుగ చేసుకున్నాక, అదే రోజు వారిని వదిలి, మరల హైదరాబాద్‌కి

బయలుదేరి రావాలంటే మనసుకి కష్టంగా ఉంటుందని, అది బాగుండదని ముఖ్యమంత్రిగారు ఆలోచించి, పండుగ రోజుతో పాటు, మరుసటి రోజుని కూడా సెలవుదినంగా మన ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషకరంగా నేను భావిస్తున్నాను.

అంతేకాదు. క్రైస్తవులు డిసెంబర్ 31నాడు అర్ధరాత్రి వరకు చర్చిలో ఉండి, ప్రార్థనలు చేస్తారు. వారికి రాత్రంతా నిద్ర ఉండదు. కాబట్టి వారు ఉదయాన్నే లేచి, ఉద్యోగాలకు పోవాలంటే కష్టంగా ఉంటుందని భావించి, కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవలసి ఉంటుందని చెప్పి, జనవరి 1వ తేదీన కూడా సెలవుగా ప్రకటించడం జరిగింది.

క్రిస్‌మస్ పండుగ సందర్భంగా ప్రతీ చర్చిలో అందరికీ మంచి భోజన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసిన ప్రభుత్వం గతంలో ఎప్పుడూ చూడలేదని మనవి చేస్తున్నాను. కేవలం క్రిస్టియన్లే కాదు, ఈ పండుగని అన్ని వర్గాల వారు కలిసి జరుపుకునే విధంగా వాతావరణాన్ని ఏర్పాటు చేసారు. బీదవారికి బట్టల పంపిణీ కార్యక్రమం కూడా క్రిస్‌మస్ సందర్భంగా చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంత గొప్ప కార్యక్రమం చేసిన ముఖ్యమంత్రిని ఎవరైనా మరువగలరా? ఖచ్చితంగా ఆ ఏసు ప్రభువు దీవెనలు మన ముఖ్యమంత్రికి ఉంటాయని నేను విశ్వసిస్తున్నాను. వారు తలపెట్టే కార్యక్రమాల విషయంలో తప్పకుండా ఆయన సహాయం చేస్తాడని నేను నమ్ముతున్నాను. గతంలో ఎన్నడూ, ఎవరూ చేయని కార్యక్రమాలు, అనేక మంచి పనులు ఆయన చేసాడు. ఇది ఎవరో ఇచ్చిన సర్టిఫికెటు కాదు. భారతదేశంలో ఎన్నో సర్వే రిపోర్టులు వస్తున్నాయి. ఈ సర్వేలు ఏ పార్టీలు, ఏ వ్యక్తులకి సంబంధించినవి కావు. ఇది యావత్‌దేశంలో ప్రజల అభిప్రాయం మేరకు వెలువడిన రిపోర్టులని మనవి చేసుకుంటున్నాను. రాబోయే రోజుల్లో మరింత మంచిగా ఉంటుంది. ఈ సభ బాగా నడుస్తుంది. ఈ రాష్ట్రం మరింత బాగుంటుంది.

బైబిల్‌లో ఒక మాట ఉంది. బీదవాళ్లను ఎవరైతే చూస్తారో, మేలు చేస్తారో వారికి దేవుడి ఆశిస్సులు ఉంటాయి. కాబట్టి ఏసు ప్రభువు కృప వలన ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: 2017, మార్చి 25వ తేదీ, శనివారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then the House adjourned at 1.32 PM to meet again at 10 AM on 25.03.2017)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”**